సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 253
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | మంగళవారం 09 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


# బీహార్‌లో సర్ ప్రక్రియలో ఆధార్ చెల్లుబాటు

## ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలి కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(సాక్ష్యం: బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు– అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ ప్రక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం మిగతా 2 లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు..

### బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(సాక్ష్యం: సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. 2 లో

## ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు

### బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు– 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి –ట్రెజరర్, మరొకరు 2 లో

## 21నుంచి దసరా సెలవులు

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 2 లో

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికే ఓవైసీ మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్8(సాక్ష్యం: ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మజ్లిస్ తన మద్దతు ప్రకటించింది. సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి ఫోన్ చేసి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో.. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడమే సమంజసమని భావిస్తున్నట్లు ఒవైసీ పేర్కొన్నారు. 2 లో

**దేశ రాజకీయాలు ఆసక్తిగా గమనిస్తున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఈ ఎన్నికలో అధికార ఎన్డీఏ కూటమి, ప్రతిపక్ష ఇండియా కూటమి మధ్య పోరు నెలకొంది. ఎన్డీఏ తరపున సీనియర్ నేత, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పోటీ చేస్తుండగా, ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలుగుతేజం జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో నిలిచారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఎన్నికను రెండు ప్రధాన కూటముల మధ్య బలపరీక్షగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.**



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్‌డిఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..
- ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..
- వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్8(సాక్ష్యం: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. మిగతా 2 లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బీఆర్ఎస్

### ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

హైదరాబాద్, సెప్టెంబర్8(సాక్ష్యం: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు– తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు– సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు–, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు–గా ఆ పార్టీ వర్గాల్లో మిగతా 2 లో..

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

### ఎంపిలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్8(సాక్ష్యం: ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు– సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు– ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒతిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే మిగతా 2 లో..




# అభివృద్ధి ఆగదు

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- ఎట్టిపరిస్థితుల్లోమూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- ప్రజల దాహార్తిని తీర్చుతామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపన

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు– సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు మిగతా 2 లో..

## అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

### లాంచనంగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ– కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ– ఉంటుందని పేర్కొంటు–న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు– పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.




## రద్దయిన నోట్లు భారీగా పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 8(సాక్ష్యం: హైదరాబాద్ నగరంలో రద్దయిన పెద్ద నోట్లు– భారీ మొత్తంలో పట్టు–బడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ మిగతా 2 లో..

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

- బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి మిగతా 2 లో..

# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

## వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ

## బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు మిగతా 3 లో..

## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

### పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్

### టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. మిగతా 3 లో..

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

- అందరితో చర్చించిన తరువాతే కేసీఆర్ నిర్ణయం
- కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా మిగతా 3 లో..



## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

- డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు
- అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ మిగతా 3 లో..

# సంపాదకీయం

## లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉ ందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ట కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

## మొసలి కన్నీరు కార్చడంలో కేటీఆర్ దిట్ట

### ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీ-ఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.
అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉ న్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉ భయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉ భయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉ న్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉ న్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉ ంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి.
వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనదు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# అభివృద్ధి ఆగదు

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి.



హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉ ంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళు ్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి..

ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు..

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు

మొదటిపేజీ తరువాయి..

జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికే ఓవైసీ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు- 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఆయనకే తమ ఓటు అని ఓవైసీ ప్రకటించారు. మజ్లిస్ పక్షాన పార్లమెంటులో ఓవైసీకి ఒక్కరికే ఓటుంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బీఆర్ఎస్


మొదటిపేజీ తరువాయి..

వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్- బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉ పరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ-వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

సరిపెట్టు-కోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉ భయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే..




పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు- వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు- హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉ పరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉ పకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

## రద్దయిన నోట్లు భారీగా పట్టివేత

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు- విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.




## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీష్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీని మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక రాజకీయ సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు, దేవాదుల, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

హైదరాబాద్,సెప్టెంబర్8(సాక్ష్యం): కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్ప, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేదే వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

హైదరాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు.

## టోల్ ప్లాజా వద్ద కంటైనర్ దగ్ధం

నిజామాబాద్,సెప్టెంబర్ 8(సాక్ష్యం: జిల్లాలోని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద కంటైనర్ లారీ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు రావడంతో ఈ ప్రమాదం సంభవించింది. మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. వాటిని ఆర్పేందుకు టోల్ ప్లాజా సిబ్బంది ప్రయత్నించారు. అనంతరం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. కంటైనర్ హైదరాబాద్ నుంచి నాగపూర్‌కు పార్సిల్స్ తీసుకెళ్తున్నట్లు- గుర్తించారు.

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి..

రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క-సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు- తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ- లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

మొదటిపేజీ తరువాయి..

రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **శ్రీ తిరుమల వంశీకిరణ్ తండ్రి టి. రణయ్య** ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్ వద్ద క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి 1. సిహెచ్. వెంకట నరసింహారెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి మరియు 4 ఇతరులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిపిఏ హోల్డర్ కె. పెద్దిరాజు (353/84) ద్వారా **శ్రీమతి టి. ఊర్మిళ భర్త రామయ్య** తరపున అమలు చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) **డాక్యుమెంట్** నం. **2634/1986, తేదీ: 04-03-1986** ను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న పత్రాలు ఎవరికైనా దొరికితే క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలను కుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, అలా చేయకపోతే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు మరియు నా క్లయింట్ ముందుకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పెద్ద అంబర్‌పేట మునిసిపాలిటీ కింద, పెద్ద అంబర్‌పేట గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 583లోని ప్లాట్ నెం. 31ని కలిగి ఉన్న ఓపెన్ ల్యాండ్ యొక్క భాగం 300 చదరపు గజాల విస్తీర్ణంలోని యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారు భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 30, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 27.

**సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్-500016.**
**ఫోన్: 09440067560**

### బహిరంగ ప్రకటన

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీమతి మంద అనిత, భర్త: శ్రీ. మంద సుదర్శన్,** సికింద్రాబాద్, రాంగోపాల్ పేట, మున్సిపల్ నెం. 1-8-115/16/1 కలిగిన ఇల్లు, 37.0 చదరపు గజాలు లేదా 30.93 చదరపు మీటర్లకు సమానం, అయిన ఇంటిపై **ఋణం పొందుటకు,** సికింద్రాబాద్ కి **చెందిన దరఖాస్తు** కలిగిన దానిని హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 28-06-2025 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1352/2025, రిజిస్టర్డ్ ఆఫీస్ సికింద్రాబాద్‌లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నవి. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్‌ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్‌తో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**క్యాన్పిన్ హోమ్స్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నం. 5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ,**
**కొత్తపేట, రంగారెడ్డిజిల్లా-500035**
**ఫోన్ నం. 6301426732**

### CSB Bank — Trusted Heritage Smart Future
### PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 15th September 2025 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal.Outstanding as on 07/09/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **MULAKALAPALLI** | | | | |
| 1 | Anumula Sai Kiran | 4934837 | 2 | 54059.6 | 9.8 |
| 2 | Batthula Aruna | 4872892 | 1 | 38266 | 6.2 |
| 3 | Jangali Venkanna | 7995189 | 2 | 398502 | 75.4 |
| 4 | Jarpula Shivaji | 4763875 | 1 | 110204.5 | 18 |
| 5 | Kondaveeti Rajasekhar | 7808398 | 3 | 603872.23 | 96.9 |
| 6 | Madhoju Veera Boja Chary | 4771342 | 3 | 331107.97 | 51 |
| 7 | Mekala Sharadha | 4870785 | 4 | 626363.85 | 95.9 |
| 8 | Nune Krishna | 4924277 | 3 | 321306.27 | 58 |
| 9 | Rajeswary Vuke | 4759867 | 1 | 50084 | 9 |
| 10 | Shauk Lal Bee | 4776461 | 1 | 120764.5 | 21 |
| 11 | Sunnam Baburao | 7810493 | 3 | 229518 | 41.75 |
| 12 | Uppa Pedababu | 4771820 | 3 | 546460 | 97.86 |
| 13 | Vemula Prasanth Babu | 4955517 | 2 | 136884.5 | 23.9 |
| | **JULURUPADU** | | | | |
| 14 | Jetti Sai Laxmi | 7991440 | 2 | 485236.66 | 89.99 |
| 15 | Lakavath Durga | 4903343 | 1 | 165716 | 27.27 |
| 16 | Nunavath Paramesh | 7964134 | 4 | 436789 | 80.34 |
| | **SOMAJIGUDA** | | | | |
| 17 | H Madhu | 4822769 | 2 | 249024.04 | 46.61 |
| 18 | Madeshi Laxminarayana | 5043321 | 1 | 29489 | 4.8 |
| 19 | Manchiravula Rohit Kumar | 4870584 | 1 | 177289 | 29.2 |
| 20 | Mohammed Aleemuddin | 4933381 | 1 | 172811 | 30.25 |
| | **KHAMMAM** | | | | |
| 21 | Akula Mounika | 5039495 | 1 | 116180.5 | 19.2 |
| 22 | Angirekula Upendhar | 5035154 | 1 | 28640.5 | 4.5 |
| 23 | Barla Sharada | 5043820 | 4 | 680468.4 | 122.1 |
| 24 | Dharavath Keshava Prasad | 5039184 | 1 | 134065.5 | 23.9 |
| 25 | Dharavath Prasad | 8263838 | 1 | 256932 | 40.8 |
| 26 | Dongala Ramakotesh | 8248930 | 1 | 544929 | 87.2 |
| 27 | Kankara Chandra Mohan Reddy | 8247397 | 1 | 574465 | 92 |
| 28 | Pasupuleti Hareesh | 5000988 | 1 | 36807 | 5.8 |
| 29 | Pati Laxmi | 5043525 | 1 | 96046 | 15.2 |
| 30 | Rakhireddy Sailaja | 8246463 | 1 | 711371 | 113.7 |
| 31 | Shaik Basha | 5039291 | 1 | 141891.5 | 22.4 |
| 32 | Syed Rizwan | 8249064 | 1 | 1362527 | 214.8 |
| 33 | Thota Sunitha | 5043546 | 2 | 217964 | 32.7 |
| 34 | Vallepu Rambabu | 5033245 | 1 | 127739.5 | 20.1 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

TELANGANA | Date : 09.09.2025 — Sd/- Authorized Officer, CSB Bank

### Canara Bank
A Government of India Undertaking — सिंडिकेट Syndicate

**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
E-MAIL:cb7619@canarabank.com

**Ref: 7619/LITL/SALE NOTICE/03/2025-26** — **Date: 08.09.2025**

**అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, రూల్ 8(6) & 6(2)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లు మరియు హామీదారులు (ఎ) శ్రీ ఎల్ మధుసూదన్ రావు తండ్రి ఎల్.వి. రామా నాయుడు (బి) శ్రీమతి రామలక్ష్మమ్మ తండ్రి మాల్కొండయ్య వేమన వారి నుండి సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజర్‌మెంట్ బ్రాంచ్‌కు బకాయి ఉన్న రూ. 12,48,55,25,964.11 (రూపాయలు ఒక వెయ్యి రెండు వందల నలభై ఎనిమిది కోట్ల యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల అరవై నాలుగు మరియు పదకొండు పైసలు మాత్రమే) (30/04/2025 నాటికి ఒప్పంద బకాయిలు మరియు 01/05/2025 నుండి విధించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు) రాబట్టుకొనేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడం జరిగింది, తరువాత ఫాలో అప్ కోసం కెనరా బ్యాంక్ యొక్క SAM బ్రాంచ్, సికింద్రాబాద్‌కు బదిలీ చేయబడిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన 25.09.2025న విక్రయించడం జరుగుతుంది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ మరియు వివరాలు**

లాట్ నం.1 ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కాన్పూర్ దేహత్ జిల్లా, భోగింగ్‌పూర్ తహసీల్, చాపర్‌ఘాటా గ్రామంలోని "థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రత్యేకంగా సేకరించిన" క్రింద వివరించిన సర్వే నం./గట నం.లోని 126.9694 హెక్టార్లు/313.6144 ఎకరాలు ఖాళీగా ఉన్న వ్యవసాయేతర భూమి అంతా

జిలా 1 రామబాయి నగర్ తెహసీల్ 2 భోగ్నిపూర్ పర్గణ 3 భోగ్నిపూర్ గ్రామం 4 చాపర్‌ఘట

| గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో |
|---|---|---|---|---|---|
| 637 | 1.239 | 674 min | 0.819 | 756min. | 0.666 |
| 638 | 0.184 | 674 min | 0.461 | 757min. | 0.307 |
| 639 | 0.102 | 674 min | 0.676 | 757min. | 0.410 |
| 640 | 0.082 | 674 min | 0.410 | 757min. | 0.2689 |
| 658/1 | 0.307 | 676 min. | 0.410 | 757min. | 0.102 |
| 658/2 | 0.410 | 676 min. | 0.287 | 759 min. | 0.2050 |
| 658 min. | 0.512 | 676 min. | 0.563 | 759 min. | 0.3075 |
| 659 | 0.522 | 676 min. | 0.205 | 759 min. | 0.225 |
| 659 | 0.522 | 676 min. | 0.205 | 759 min. | 0.225 |
| 662 min. | 0.3263 | 677 min. | 0.512 | 759 min. | 0.410 |
| 662 min. | 0.154 | 677 min. | 0.717 | 759 min. | 0.2870 |
| 662 min. | 0.0510 | 677 min. | 0.410 | 759 min. | 0.410 |
| 663/1 | 0.116 | 677 min. | 0.410 | 764 min. | 1.229 |
| 663/2 | 0.116 | 677 min. | 0.205 | 765 min. | 0.819 |
| 663/3 | 0.116 | 748 min. | 2.049 | 765 min. | 0.164 |
| 663/4 | 0.116 | 748 min. | 0.082 | 765 min. | 0.819 |
| 665 | 1.454 | 749 | 0.799 | 766 min. | 1.434 |
| 666 min. | 0.410 | 750 min. | 0.164 | 766 min. | 0.922 |
| 667 | 0.369 | 750 min. | 0.502 | 766 min. | 0.410 |
| 669 | 0.051 | 751 | 0.051 | 766 min. | 0.297 |
| 670 | 0.051 | 752 min. | 0.256 | 767 min. | 1.536 |
| 671 min. | 0.410 | 752 min. | 0.328 | 767 min. | 0.615 |
| 671 min. | 0.819 | 752 min. | 0.307 | 768 min. | 1.526 |
| 672 | 1.024 | 753 | 0.738 | 769 | 1.536 |
| 672 min. | 1.454 | 754 | 0.400 | 770 min. | 1.536 |
| 673 min. | 0.205 | 755 min. | 0.461 | 770 min. | 0.297 |
| 673 min. | 1.413 | 755 min. | 0.133 | 770 min. | 0.205 |
| 673 min. | 0.256 | 756 min. | 0.041 | 771 min. | 0.205 |
| 771 min. | 0.102 | 785 min. | 0.819 | 808 min. | 0.215 |
| 771 min. | 0.451 | 786/2 | 1.126 | 808 min. | 0.328 |
| 771 min. | 0.410 | 786/1 | 0.727 | 808 min. | 0.307 |
| 771 min. | 0.717 | 791 | 1.424 | 808 min. | 0.410 |
| 772 min. | 0.594 | 792 min. | 0.2050 | 809 min. | 0.615 |
| 772 min. | 0.7680 | 792 min. | 0.5630 | 809 min. | 0.758 |
| 773 min. | 1.536 | 797 min. | 0.051 | 810 min. | 0.717 |
| 773 min. | 0.481 | 797 min. | 1.536 | 810 min. | 0.205 |
| 774 min. | 0.307 | 797 min. | 0.348 | 810 min. | 0.205 |
| 774 min. | 0.758 | 798 min. | 0.164 | 811 min. | 0.502 |
| 774 min. | 0.205 | 798 min. | 1.536 | 811 min. | 1.331 |
| 775 min. | 0.615 | 799 min. | 0.717 | 811 min. | 0.205 |
| 775 min. | 0.615 | 799 min. | 1.024 | 812 min. | 0.102 |
| 776 min. | 0.922 | 800 min. | 1.536 | 812 min. | 0.819 |
| 776 min. | 0.645 | 800 min. | 0.348 | 812 min. | 0.082 |
| 777 min. | 0.686 | 801 min. | 0.615 | 813 min. | 0.184 |
| 777 min. | 1.536 | 801 min. | 0.819 | 813 min. | 1.434 |
| 778 min. | 0.512 | 801 min. | 0.717 | 813 min. | 0.819 |
| 778 min. | 0.307 | 802 min. | 0.307 | 814 min. | 0.287 |
| 778 min. | 0.451 | 802 min. | 1.536 | 814 min. | 0.410 |
| 778 min. | 0.410 | 803 min. | 0.707 | 814 min. | 1.229 |
| 778 min. | 0.819 | 804 min. | 0.819 | 815 min. | 0.205 |
| 780 min. | 0.615 | 804 min. | 0.819 | 815 min. | 0.130 |
| 780 min. | 0.410 | 804 min. | 0.451 | 815 min. | 0.410 |
| 780 min. | 0.758 | 805 min. | 0.153 | 818 min. | 0.512 |
| 780 min. | 0.205 | 805 min. | 0.307 | 818 min. | 0.615 |
| 781 min. | 0.400 | 805 min. | 0.205 | 819 | 1.147 |
| 781 min. | 1.024 | 805 min. | 0.615 | 820 min. | 0.307 |
| 781 min. | 0.615 | 805 min. | 1.085 | 820 min. | 0.717 |
| 781 min. | 0.164 | 806 min. | 0.615 | 820 min. | 0.205 |
| 781 min. | 0.615 | 806 min. | 0.205 | 820 min. | 0.512 |
| 781 min. | 0.819 | 806 min. | 0.574 | 821 min. | 0.113 |
| 781 min. | 0.307 | 806 min. | 0.410 | 821 min. | 0.307 |
| 782 min. | 0.563 | 807 min. | 0.748 | 821 min. | 1.536 |
| 785 min. | 0.410 | 807 min. | 0.410 | 822 min. | 0.256 |
| 785 min. | 1.065 | 807 min. | 0.410 | 822 min. | 0.205 |
| 785 min. | 0.615 | | | 822 min. | 0.307 |

జిలా 1 కాన్పూర్ దేహత్ తెహసీల్ 2 భోగ్నిపూర్ పర్గణ 3 భోగ్నిపూర్ గ్రామం4 చాపర్‌ఘట

| గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో | గట నం. | అనుమతించిన ఏరియా హెక్టార్లలో |
|---|---|---|---|
| 774 | 0.2050 | 757 min. | 0.5540 |
| 776 | 0.2050 | 660 | 0.7480 |
| 808 | 0.4100 | 748 | 0.1440 |
| 759 min. | 1.0240 | 755 | 0.5120 |
| 772 min. | 0.3840 | 767 min. | 0.5630 |
| 782/1 | 1.4340 | 810 min. | 0.4200 |
| 782/1 | 0.3590 | 662 min. | 0.0510 |
| 820 | 0.4100 | 809 min. | 1.0240 |
| 822 | 0.4100 | 782/1 min. | 0.0510 |
| 792 min. | 0.2050 | 808 min. | 0.4100 |
| 763 | 0.3790 | 788 | 0.1040 |
| 782 min. | 0.1020 | 780 | 0.2050 |
| 812 | 1.5360 | 768 | 0.9730 |
| 657 min. | 1.4340 | | |
| 658/3 | 0.4100 | | |
| 657 | 0.1020 | | |
| 661 | 0.8400 | | |
| 788 min. | 1.5360 | | |
| 662 | 0.1957 | | |
| 759 min. | 0.1025 | | |
| 757 min. | 0.3075 | | |
| 764 | 0.5630 | | |
| 759 min. | 0.0547 | | |
| 757 min. | 0.0969 | | |
| 757 min. | 0.0384 | | |

* ఈ ఆస్తిని 1320 మెగావాట్ల సామర్థ్యం గల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించి, నడపడానికి, నిర్దిష్ట ప్రయోజనం కోసం ఉపయోగించడానికి ప్రభుత్వం నుండి సేకరించడం జరిగింది.

**రిజర్వ్ ధర రూ. 25,39,00,000/- మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 2,53,90,000/-**
**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 24.09.2025న సా॥ 5:00 గం॥ల లోపు డిపాజిట్ చేయాలి**

* బ్యాంకుకు తెలిసినంతవరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.
అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ సమర్పించే ముందు అప్పులు, ఆస్తుల టైటిల్, ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి స్వతంత్ర విచారణలు చేయవలసి ఉంటుంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి, SAM బ్రాంచ్, కెనరా బ్యాంక్, సికింద్రాబాద్, ఫోన్ నంబర్ 9885660606/ 9963737045 ను సంప్రదించవచ్చు.

**ఇతర నిబంధనలు మరియు షరతులు:** ఎ) వేలం/బిడ్డింగ్ https://baanknet.com/ వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము. బి) బిడ్ సమర్పించే ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి తనిఖీ చేసి తమను తాము సంతృప్తి పరచుకోవడం బిడ్డర్ల బాధ్యత. ఆస్తిని అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో 19.09.2025న ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల మధ్య తనిఖీ చేయవచ్చు. సి) ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్ముతారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు. డి) రిజర్వ్ ధరలో 10% ఇఎండి మొత్తాన్ని M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా జమ చేయాలి లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా 24.09.2025న సాయంత్రం 5:00 గంటలకు లేదా అంతకు ముందు చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా ఇఎండి ని జమ చేయాలి. మరిన్ని వివరాలు/రిజిస్ట్రేషన్ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) వెబ్‌సైట్‌ను సంప్రదించాలి:https://baanknet.com/ సంప్రదింపు నంబర్లు:8291220220 మరియు E-mail:support.baanknet@psballiance.com. ఇ) విజయవంతం కాని బిడ్డర్ డిపాజిట్ చేసిన ఇఎండి వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇఎండి కి ఎటువంటి వడ్డీ ఉండదు. ఎఫ్) పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను రూ. 1,00,000/- గుణకారంతో మెరుగుపరచుకోవాలి. "ఆన్‌లైన్" వేలం ముగింపులో అత్యధిక బిడ్‌ను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ధృవీకరించబడితే, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. జి) విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఇఎండితో సహా) వెంటనే డిపాజిట్ చేయాలి, అంటే అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజుల్లోపు బ్యాలెన్స్ చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరను చెల్లించడంలో విఫలమైతే, మొత్తం అతను/ఆమె చెల్లించిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు జప్తు చేస్తారు మరియు ఆస్తిని తిరిగి అమ్ముతారు మరియు ఆస్తిపై లేదా దానిని తరువాత విక్రయించే మొత్తంలో ఏదైనా భాగానికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను అతను/ఆమె కోల్పోతారు. హెచ్) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయం కోసం, విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% రేటుతో TDSని తగ్గించి, TDS సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును బ్యాంకుకు సమర్పించాలి. i) వర్తించే విధంగా రవాణా, స్టాంప్ డ్యూటీ/GST రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన అన్ని ఛార్జీలను విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన/చట్టవిరుద్ధమైన బకాయిలు, పన్నులు, రేట్లు. నిర్వహణ ఛార్జీలు మొదలైనవి కూడా భరించాలి. జె) ఎటువంటి కారణం చూపకుండానే ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారి అధికారం కలిగి ఉన్నారు.

**ప్రత్యేక సూచన/జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయకూడదు. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించవు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ప్రత్యామ్నాయలను చేసుకోవాలి, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.**

తేదీ: 08.09.2025 ప్రదేశం: సికింద్రాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ఆపదలో ఉన్న వ్యక్తికి "సేవ్ పాలకుర్తి ఫోరం" ఆర్థిక చేయూత

### దాతల సహకారంతో తమిళనాడుకు చెందిన వ్యక్తికి ప్రయాణ ఛార్జీలు అందజేత

పాలకుర్తి, సెప్టెంబర్ 08 (సాక్ష్యం న్యూస్): బతుకుదెరువు కోసం బోర్ వెల్ పనికోసం వచ్చి యాజమాని మోసం చేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పాలకుర్తిలో తిరుగుతున్న



తమిళనాడుకు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి సేవ్ పాలకుర్తి ఫోరం బాధ్యులకు తారసపడి తన గోడును వివరించగా ఆ వ్యక్తికి భోజనం పెట్టించి తన బాగోగులు అడిగి, తమిళనాడులోని తన సొంత ఊరు కు వెళ్ళెందుకు దారి ఖర్చుల నిమిత్తం ఓ దాత సహకారంతో రూ.2500 లు ప్రయాణ ఛార్జీలు అందించి సేవ్ పాలకుర్తి ఫోరం ఆధ్వర్యంలో ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సేవ్ పాలకుర్తి ఫోరం అధ్యక్షులు గూడూరు లెనిన్ మాట్లాడుతూ సేవ్ పాలకుర్తి ఫోరం అభాగ్యులకు అండగా నిలుస్తుందని ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకోవడానికి దాతల సహకారంతో ఎల్లప్పుడూ ముందు ఉంటామని, న్యాయం కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ్ పాలకుర్తి ఫోరం ప్రధాన కార్యదర్శి దుంపల సంపత్, సమన్వయకర్త బండిపెల్లి మధు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సిపిఐ

చిట్యాల, సెప్టెంబర్ 8(సాక్ష్యం): వ్యవసాయ కార్మిక సమస్యలపై చిట్యాల తహసిల్దార్ జి కృష్ణ నాయక్ కు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి అనంతరం




మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వము నిధులను రెండు లక్షల కోట్ల పైచిలుకు కేటాయించి 200 రోజుల పనిని కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు అలాగే ఉపాధి హామీ పట్టణ ప్రజలకు కూడా వర్తింపజేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టాలి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలుపరిచి వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12 వేలు ఇవ్వాలి, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య పెన్షన్ 4 వేలకు పెంచి వికలాంగులకు 6 వేలు ఇవ్వాలని అన్నారు. మహిళలకు గృహలక్ష్మి 2500 రూపాయలు ఇవ్వాలి అలాగే పేదలు సాగు చేసుకున్న భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం భూమి లో గుడిసెలు వేసిన వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి పక్కా ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్,జిల్లా సత్యం,దేశగోని బాలరాజు, బొలుగురి లింగయ్య ఏళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా నరసింహారెడ్డి కి నివాళులర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి

చిట్యాల సెప్టెంబర్ 08(సాక్ష్యం): చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నర్సింహా రెడ్డి





ఆదివారం నాడు మరణించారు ఆయన పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహా దారులు వేంనరేందర్ రెడ్డి,నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం,మధర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,పట్ల జనార్దన్,జనపాల శ్రీను,కురుపటి లింగయ్య,పాకాల దినేష్,మర్రి రమేష్ మేడబోయున శ్రీను,ఉయ్యాల నరేష్, %శ్రీ%బోయ స్వామి,ఎలిమినేటి హరి ప్రసాద్, అనంతుల శంకర్,గంగాపుర%శీ% వెంకన్న,పల్లపు రామకృష్ణ,బోయ లక్ష్మయ్య,జనపాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత

**సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్ ఏర్పాటు**

**విద్యార్థులకు గుణాత్మక విద్యనందించే దిశగా అడుగులు**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ), సెప్టెంబర్ 8: పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు



కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల మరియు కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు పర్యటన సోమవారం టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దానోర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను, టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లుపల్లి తాండ మొరవని కుంట తండా యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు , రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ భాషా, ఎమ్మార్వో తులసీరామ్, ఎంపీడీవో రియాజుద్దీన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాన్ కిషన్ సుబేదార్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టీఏ సభ్యులు మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి సర్వాని సరోజ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ నెంబర్ సయ్యద్ యూసుఫ్, సుధాకర్, ఆకులు పాపయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగళ సంగయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మజార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ , కంకర భరత్ భూషణ్ చీలపల్లి రవిశంకర్, అందోల్ విట్టల్ ,సర్వాని లక్ష్మణ్ ,భక్తుల కిషోర్, మేతరి రవికుమార్ , ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది

సదాశివపేట సాక్ష్యం న్యూస్




సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన అధ్యాపకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తారా కళాశాలలో ఈ సంవత్సరము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన డాక్టర్ సదయకుమార్ను, జాతీయస్థాయిలో ఇస్త్రీ ఫౌండేషన్, నీతి అయోగ్, ఐ ఏ ఆర్ డి ఓ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ జాతీయ అవార్డు కుగాను డాక్టర్ ఎస్ విజయను మరియు సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ అవార్డును పొందినందుకు డాక్టర్ మహంతయ్య గార్లకు ఎన్ఎస్ఎస్ విభాగాలు, స్టాఫ్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలిపినారు.

ఉపాధ్యాయుడు నిరంతర అన్వేషి, మార్గదర్శకుడు, భవిష్యత్తు దేశ నిర్మాణ సూచి, సరియైన సమాజ నిర్మాణము ఉపాధ్యాయుడి ద్వారానే సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. అందుకే జవహర్లాల్ నెహ్రూ దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య నిర్మాణము జరుగుతుందని తెలిపినారు. ఉపాధ్యాయుడు భగవంతుని స్వరూపమని, ఉపాధ్యాయుడి సత్ప్రవర్తన ద్వారానే విద్యార్థులు సత్పురులుగా మారతారని, నవ సమాజ నిర్మాణము ఉపాధ్యాయుడి ద్వారానే సాధ్యమవుతుందని తెలిపినారు. ఉపాధ్యాయుడు లేని సమాజాన్ని ఊహించలేమని, ఉపాధ్యాయుడు భవిష్యత్తు నిర్మాత అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, %xూాజ% కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ ,డాక్టర్ వాణి ,డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతీ దేవి, డాక్టర్ మిథున్ రాథో ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ విడుదల చేయాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో భిక్షాటన

నర్సంపేట సెప్టెంబర్ 8( సాక్ష్యం న్యూస్ ) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,




స్కాలర్షిప్ విడుదల చేయాలని భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారని అన్నారు. పైతరగతులకు వెళ్లాలంటే వారికి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది.ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ నేడు ఒకటే హెచ్చరిస్తుంది వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సిద్దు, గణేష్, అభిలాష్, ప్రవీణ్, నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# " కరేడు " రైతన్నలకు అండగా లిబరేషన్ " దళాధిపతి "..

**ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు భూసేకరణకు400 ఎకరాలు సరిపోద్దా..?**

**మిగిలిన 7,948 ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రూ.కోట్లు పోగేసుకోవడానికే కదా'..?**

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల విధానాలతో ప్రజలలో ఏడాదికే అసంతృప్తి సెగలు..?**

**" కరేడు " భూ రైతన్నలతో ముఖాముఖిగా విజయన్న..**

**కరేడు బాధిత రైతుల పక్షాన అండగా " లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ "**

ఒంగోలు, సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్: ఒకవైపు సుందర సముద్ర తీరం.మరోవైపు బంగారు పంటలు పండే నేల.అలాంటి నేలలో ఓ పరిశ్రమ స్థాపనకు ఏర్పాట్లు సాగుతున్నాయి.సారవంతమైన భూముల్ని లాక్కొని బతుకులు బుగ్గిపాలు చేస్తారా..? అంటూ గ్రామస్థులు నిరసన గళాన్ని వినిపిస్తున్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలదే పై చేయి కదా..?మరి ఎందుకు ఆందోళనలు జరుగుతున్నాయి..? భూ సేకరణ కావాలంటే..భూముల ఓనర్లతో ప్రశాంతంగా మాట్లాడవచ్చు కదా..?ఆందోళనలు ఎందుకు చెలరేగుతున్నాయి..?ప్రాణాలైనా ఇస్తాం అనే మాట..?స్థానికుల నుంచి ఎందుకు వస్తోంది..? అలాంటి పరిస్థితి వారికి ఎందుకు వస్తోంది..? అంటూ సోమవారం నాడు ప్రకాశంజిల్లా ఉలవపాడు మండలం " కరేడు " గ్రామ రైతులతో " లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ " వ్యవస్థాపకులు దళాధిపతి మాజీ ఐఏఎస్ " జి.యస్ .ఆర్ .కె.ఆర్ విజయ్ కుమార్ " బాధిత రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో చేపడుతున్న వ్యవసాయ భూముల నిలువు దోపిడీల పై కన్నెర చేస్తూ " ఇండోసోల్ కంపెనీ " కి 400 ఎకరాలు సరిపోతాయని అందరూ చెబుతుంటే ప్రభుత్వం మాత్రం



8,348 ఎకరాలు కావాలని విలువైన పచ్చటి భూములను లాక్కుంటోంది.రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రూ.కోట్లు పోగేసుకోవడానికే కదా' అంటూ కరేడు గ్రామస్థులకు దిశా నిర్దేశం చేశారు.పరిశ్రమల కోసం సేకరించిన భూముల పరిస్థితి,నష్టపోయిన గ్రామాల ప్రజల దుస్థితి కళ్ల ముందు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా తమ వ్యవసాయ సాగు పొలాల జోలికి వస్తే మూకుమ్మడిగా తగలబెట్టుకుంటామని మహిళలు హెచ్చరించినప్పటికీ " ఎన్డీఏ కూటమి ప్రభుత్వం " నేటికీ కరేడు రైతుల పై కపటప్రేమను ప్రదర్శిస్తూనే ఉందంటూ ఆయన ఎద్దేవా చేశారు.అలాగే ఈ పరిశ్రమ ఏర్పాటు చేయాలనుకున్న ప్రాంతంలో బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది.దీంతో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటును కరేడు వద్దకు మార్చారు.దీని కోసం కూటమి ప్రభుత్వం భూసేకరణకు సిద్ధమవుతోంది. దాదాపు 8,300 ఎకరాల భూములు కట్టబెట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.అయితే భూములు ఇచ్చేందుకు రైతులు,స్థానికుల నుంచి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.తీరం వెంబడి ఉన్న అత్యంత సారవంతమైన భూములను ఇచ్చి రోడ్డున పడేందుకు తాము సిద్ధంగా లేమని కరేడు రైతులు తెగేసి చెబుతున్నట్లుగా ఆయన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర అధికార ప్రతినిధి దమ్ము వెంకటేష్ ,జై ఠాగూర్ నాయక్ మరియు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




కోదాడ సెప్టెంబర్ 8 (సాక్ష్యం ) వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు కోదాడ యం యస్ కళాశాలలో డిస్ట్రిక్ట్ వి 104ఎ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి గవర్నర్ అధికారిక పర్యటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాతల సహకారంతో ఒక బీద కుటుంబానికి నెలకి సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం దాత : కాటేపల్లి నరసింహారావు, 5 గురు మహిళలకు చీరల పంపిణి దాత : మహాలక్ష్మి శారీస్ %డ% డ్రెస్సెస్ ,కోదాడ,5 గురు బీద మహిళలకు ఒక్కొక్కరికి 200 చొప్పున పెన్నుల్లు పంపిణి దాత: పోలిశెట్టి నవీన్ కుమార్, ఐపిసి ,30 మంది విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణి దాత : దేవరశెట్టి చిన్న బ్రహ్మం,కోదాడ అందజేయడం జరిగింది. కార్యక్రమాలకు సహకరించిన దాతలను శాలువాల తో సన్మానించడం జరిగింది. ఎం ఎస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి ,బిక్కుమళ్ల కృష్ణ,మిట్టపల్లి భాస్కర్ ,సామ శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్ పాల్గొన్నారు.

## బాణోతు మస్రు సంతాప సభ

– హాజరైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ – అడిషనల్ సెక్రెటరీ వి సైదా నాయక్




కోదాడ సెప్టెంబర్ 8 (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని భీక్యాతండ గ్రామ మాజీ సర్పంచ్ బాణోతు అంబేద్కర్ మాతృమూర్తి బాణోతు మస్రు సంతాప సభ సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అడిషనల్ సెక్రెటరీ వి సైదా నాయక్ హాజరై మాట్లాడారు. మస్రు ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. మంజు నాయక్ గోపాల్ నాయక్ హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి , కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇల్ల సీతారాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాన్ రాజ్, రామలక్ష్మీపురం నాయకులు సాగర్ రెడ్డి లతీఫ్ నాగ ప్రసాద్ , కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ బానోత్ అంబేద్కర్ రెడ్యా నాయక్ రామోజీ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఉత్తమ సోషల్ వర్కర్‌గా
## అవార్డు అందుకున్న గుండెపంగు రమేష్



కోదాడ సెప్టెంబర్ 8 (సాక్ష్యం) తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ రోజు హైదరాబాద్ రవీంద్రభారతిలో మాస్టార్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వజన కళామండలి 49 వ వార్షికోత్సవ సభలో జరిగే సత్కారానికి ఉత్తమ సోషల్ వర్కర్ గా కోదాడ వాసి గుండెపంగు రమేష్ కు అవార్డు అందించారు. గుండెపంగు రమేష్ సోమవారం మాట్లాడుతూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రముఖ వాగ్గేయ కారులు,సినీ గేయ రచయిత, విశ్వజన కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్జీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం




చిట్యాల సెప్టెంబర్ 8(సాక్ష్యం) చిట్యాల మండలం ఏపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల నందు సోమవారం నాడు డిజిటల్ క్లాసు రూమ్ ను ప్రారంభించడం జరిగింది ఏపూర్ గ్రామవాసి ఎర్రసాని ఈశ్వర్ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించడం జరిగింది.స్థానిక కేబుల్ ఆపరేటర్ తాటి శ్యాంసుందర్ సహకారంతో డిజిటల్ క్లాస్ రూమ్ ను ఏర్పాటు చేయనైనది. డిజిటల్ క్లాస్ రూమ్ ను ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి,ఎపిపిసి చైర్ పర్సన్ వలిగొండ పద్మ లింగస్వామిలు ప్రారంభించడం జరిగింది. అనంతరము డిజిటల్ రూమ్ కి, టీవీ అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరీష్ అంజయ్య ఉపాధ్యాయులు వీ కృష్ణ బి శివ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి

### సీపీఎం నాయకులు




చిట్యాల సెప్టెంబర్ 8(సాక్ష్యం)బీ అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నాడు చిన్న కాపర్తి గ్రామానికి చెందిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల క్రితం పేద ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఎన్ని రకాల ఆందోళనలు చేసినా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకపోతే, ప్రజలందరిని సమీకరించి గుడిసెలు వేయవలసి వస్తోందని హెచ్చరించారు.పదిహేనున్నర ఎకరాల భూమి లో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం,పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం తో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ లకు స్థలం కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు.తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ లో దృష్టి కి ఈ విషయం తీసుకెళ్లి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ మండల నాయకులు రంగాపురం భాస్కర్ , బిజెపి నాయకులు పొకాల నర్సింహా, కాంగ్రెస్ నాయకులు శిరసు ఇద్దయ్య, సిపిఎం నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, పార్వతమ్మ, ప్రమీల, లోడే విష్ణుమూర్తి,హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో జూనియర్
## కళాశాల ఏర్పాటు చేయాలి: ఎస్ఎఫ్ఐ



చిట్యాలసెప్టెంబర్ 8(సాక్ష్యం) చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని చిట్యాల తహసీల్దార్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆరూరి ప్రణీత్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే చిట్యాలకు జూనియర్ కళాశాల మంజూరైంది, భూసేకరణ కూడా చేశారని తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుతున్నారని, కాలేజీ ఏర్పాటైతే పేద వారికి అనుకూలంగా ఉంది సమస్యలు పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శశికుమార్, రాము, విఘ్నేష్ పాల్గొన్నారు.

### కోదాడ పిల్లల ప్రవర్తన పై
## కోదాడ సీఐ శివశంకర్ పోస్ట్ వైరల్



కోదాడ సెప్టెంబర్ 8 : (సాక్ష్యం ) తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రమశిక్షణ మాటలతో రాదని, కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుందని ఆయన అన్నారు. పిల్లలకు బడిలో ఉపాధ్యాయులన్నా, ఇంట్లో తల్లిదండ్రులన్నా భయం లేదని, ఫలితంగా సమాజం ఈరోజు భయభ్రాంతులకు గురవుతోందని, వాళ్లే ఈరోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారని ఆయన తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల ద్వారా మెరుగైన
## విద్యా ప్రమాణాలు సాధ్యం కలెక్టర్

ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకోవాలి



మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 8 సెప్టెంబర్ ఈవారం 378 లబ్ధిదారులకు 03 కోట్ల 88 లక్షల రూపాయలుఎకౌంట్లో జమ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ టేక్మాల్ మండలంలో దన్నూరా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి సమీక్షించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయి అని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా ఈ వారం 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు , ఇల్లు బేస్మెంట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

### ఏఐఎల్‌యు జాతీయ
## వర్క్ షాప్‌కు హాజరైన న్యాయవాది వీరేష్



నర్సంపేట (సాక్ష్యం న్యూస్) :ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏ ఐ ఎల్ యు ) జాతీయ వర్క్ షాప్ సమావేశాలు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నీ ఇండోర్ లో 6–7తేదీ లో జరిగిన సమావేశంలో ప్రతినిధిగా వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన న్యాయవాది కందికట్ల వీరేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా ఏఐఎల్ యు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రాజేంద్రనాథ్ , జాతీయ ఉపాధ్యక్షులు తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కె. సత్యనారాయణ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్నంశెట్టి. వేణుగోపాల్ రావు తో పాల్గొనడం జరిగింది. జాతీయ సమావేశాలకు అవకాశం ఇచ్చిన ఏఐఎల్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు.

### పంచాయతీ కార్మికుల
## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: జిట్టా నగేష్



చిట్యాల సెప్టెంబర్ 8(సాక్ష్యం) గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు సోమవారం నాడు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్(సిఐటియు ) యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి,ఈ మేరకు యం పి డి ఓ జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మురికి కాలువలు శుభ్రం చేసి, పరిసరాలు పరిశుభ్రంగా చూసే గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలు సకాలంలో అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంగాల బాలమ్మ, జంగయ్య, సత్తెమ్మ, యాదయ్య, మల్లేశం, గణేష్,మధు, జయమ్మ,పెర్కా నర్సింహా, సువర్ణ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మ దహనం



చిట్యాల సెప్టెంబర్ 08(సాక్ష్యం)బీ వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఇతర మతస్థుల గురించి మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతున్న సమయంలో అభ్యంతరం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పై పోలీసులు కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడు పీక వెంకన్న ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మంత్రి మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు హిందువులను అవమానకరంగా మాట్లాడినందుకు హిందూ సమాజానికి తక్షణమే మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉయ్యాల లింగస్వామి,ఆకుల వెంకన్న,అశోక్ గౌడ్,గడీల కోటేష్ శ్రీనివాస్, కొరబోయిన లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం



చిట్యాల సెప్టెంబర్ 8(సాక్ష్యం)బీ చిట్యాల మండలం పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఓటర్ ముసాయిదాపై మండల స్థాయిలో ఉన్న వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ లోని షెడ్యూల్ వివరాలను వివరించడం జరిగింది ఎంపీటీసీ వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 వరకు అందజేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,బిజెపి అధ్యక్షుడు పీక వెంకన్న,కాంగ్రెస్ నాయకులు అద్దెల నర్సిరెడ్డి,యాకరి లింగస్వామి,అద్దెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మేధావులను సమాజానికి అందించేది ఉపాధ్యాయులే

– జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు జానకి ఘన సన్మానం




చిట్యాల సెప్టెంబర్ 8(సాక్ష్యం) చిట్యాల మండలం వట్టిమర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాల అవార్డు స్వీకరించిన సందర్భంగా సింగిల్ విండో మాజీ ఛైర్మన్ నర్రా మోహన్ రెడ్డి,ఎం పి ఎల్ వర్రీత్రమ విభ అజయ్ కుమార్ జిఎం సదన్ బాబు ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే వనిపాకల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దంతూరి సైదులు గౌడ్ గంప రవీందర్ రెడ్డి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాజాల శీనయ్య చారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానాన్ని అందించేది ఒక్క ఉపాధ్యాయులే అన్నారు ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలనే జీవిత సత్యాలను నేర్పించేది ఉపాధ్యాయులు అన్నారు గొప్ప గొప్ప మేధావులను సమాజానికి అందించేది ఒక ఉపాధ్యాయులే అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట,ఎంపీ ఎల్ వరిత్రమ ప్రతినిధులు జోగారావు,సాగర్ల నరేష్,వనిపాకల పాఠశాలఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కౌసల్య, ఉపాధ్యాయులు జ్యోతి, నరసింహ, నజ్మాన్నీసా, విజయ, కవిత మహేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మండల పరిషత్ సదాశివపేట కార్యాలయంలో
## వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని 08.09.2025 నాడు మండల ప్రజా పరిషత్ సదాశివపేట కార్యాలయములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశంలో యం.పి.టి. సి/జెడ్.పై.టి.సి. ఎన్నికలు2025 కు సంబంధించిన ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాలు జాబితా గురించి చర్చించనైనది. ఇట్టి సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి లక్ష్మీ మాట్లాడుతూ ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సూచించాలని కోరినారు. ఇట్టి సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు మండల పంచాయతీ అధికారి శ్రీ బి. సంతోష్ కుమార్ పర్యవేక్షకులు శ్రీమతి ప్రవీణ కాంగ్రెస్ పార్టీ సిద్దన్న టిఆర్ఎస్ పార్టీ నుండి పి నాగేష్ బిజెపి నుండి హరీష్ సిపిఎం పార్టీ నుండి తాజుద్దీన్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

### సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ శక్తి నగర్
## కాలనీ రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ వినతిపత్రం




సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 8వ వార్డ్ హనుమాన్ నగర్ శక్తినగర్ కాలనీ రోడ్డు నిర్మాణం చేయా%శి%డి కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ గారికి మరియు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాలనీ లో రోడ్డు గుంతలమయంగా మారి పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, మరియు దేవాలయానికి వచ్చే కాలనీ వాసులకు వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నందున మాపై దయతలచి వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కాలనీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు వాసులు కలెక్టర్ గారిని కోరడం జరిగింది.

## ఏపిలో భారీగా ఐఎఎస్ల బదిలీలు

**టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**

అమరావతి,సెప్టెంబర్ 8: ఆంధ్రప్రదేశ్లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్రామ్ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్లాల్ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్గా ప్రవీణ్ కుమార్ను బదిలీ చేశారు. ఐఏఎస్ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్కుమార్ సింఘాల్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు

**నిల్వ చేసుకోవాలన్న ఆలోచన వద్దు**

**రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచన**

శ్రీకాకుళం,సెప్టెంబర్8:



ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్ఫెడ్కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**నడ్డాతో మాట్లాని సీఎం చంద్రబాబు.. ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం**

**అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**



అమరావతి,సెప్టెంబర్ 8: రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు.. ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు. రబీ సీజన్లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం.. ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు

**కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం**

**ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం**

**హిందీ నేర్చుకోవడంలో తప్పలేదు...**

**విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు**

**ఇండియా టుడే సౌత్ కాన్క్లేవ్ లో మంత్రి లోకేశ్**



అమరావతి,సెప్టెంబర్8: తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికలైనా, ఇతర ఎన్నికలైనా మా స్టాండ్ క్లియర్గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి మీరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢిల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్కి ఫుల్స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.




# దండిగా ఎరువులు ఎంటే ఎందుకు ఇవ్వరు

**క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా? ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

ఏలూరు,సెప్టెంబర్ 8: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ-క్కై-÷-క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు-వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా రాష్ట్రంలోని రైతులు క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్న విషయం అధికారులు దృష్టికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్యూలైన్లలో రైతులను నిలబడవద్దని చెబుతున్న ప్రభుత్వం ఇంటింటికి అందించే కార్యక్రమం ఏమన్నా చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వినియోగించాలని చెబుతుంటే రైతులు మాత్రం నానో ఎరువుల వలన పంట దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలించాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించడం ద్వారా నానో ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మాత్రమే వ్యవసాయం సాగు చేస్తున్నారని అటు-వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే యూరియా,డిఏపి అధికంగా ఉండాలి గాని కొరత ఎలా వచ్చిందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. 30శాతం సాగు తగ్గినప్పటికీ ప్రభుత్వం ఎరువులను అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియా,డిఏపి లను అరికట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను నివారించాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు ఇప్పుడు చేస్తున్న పాలనకు పొంతన లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థాయి నుండి అధికారులు అందరూ రైతులకు ఎరువుల కొరత లేదని అబద్ధాలను చెబుతున్నారని క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటూ రైతులకు యూరియా, డిఏపి అందుబాటులో లేదని తెలిపారు. గత పది రోజులుగా జిల్లా కలెక్టర్ పదే పదే జిల్లాలో ఎరువుల కొరత లేదని చెబుతున్నప్పటికీ జిల్లాలో అనేకచోట్ల రైతులు ఎరువులు కోసం క్యూ లైన్ లలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పుడు జిల్లా ఇన్చార్జి మంత్రి గారు ఈరోజు ప్రత్యేకించి సమావేశం ఎందుకు ఏర్పాటు- చేశారని ప్రశ్నించారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పకుండా రైతులకు సకాలంలో యూరియా డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ గాయత్రికి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, కొండేటి రాంబాబు, కొండేటి బేబీ, ఎంఎ హకీం, ఏరియా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమణయ్య, దాసిపల్లి ఆదినారాయణ, గుంజే శ్రీను, దాచేపల్లి ఎర్రయ్య, వెదురుపర్తి శారద,షరీఫ్,ముదపాక ధనలక్ష్మి, ముదపాక సత్యనారాయణ,తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై న్యాయస్థానాల్లో పోరాడుదాం

– మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ )** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్య%శీ% వినయ్ భాస్కర్ తో, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ హనుమకొండ వరంగల్ జిల్లా బాధ్యులతో సోమవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో యూరియా కోసం, కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై, బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం హనుమకొండ చౌరస్తాలో ధర్నా నిర్వహించిన నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని లీగల్ సెల్ బృందం ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గులాబీ శ్రేణుల పక్షాన ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుందని అన్నారు. అక్రమ కేసులకు భయపడబోమని, బీఆర్ఎస్ శ్రేణులకు ఉద్యమాలు కొత్త కావని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరఫున పోరాడుతామని, వారి హక్కుల సాధన కోసం నినదిస్తామని పునరుద్ఘాటించారు. వినయ్ అన్నకు కేసులు, ఉద్యమాలు కొత్త కావని, ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లా లీగల్ సెల్ సైతం అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. పార్టీ శ్రేణుల పక్షాన, పేదల పక్షాన లీగల్ సెల్ పోరాడుతుందని తెలిపారు. లీగల్ సెల్ బాధ్యులు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, వినోద్ కుమార్ కేటీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# యూరియా కోసం శివంపేట మండలంలో రైతుల రాస్తారోకో



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం సోమవారం నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రాథమిక సహకారా కేంద్రం సెంటర్ కు యూరియా వచ్చిందని సమాధానంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు సైతం ఇచ్చారు. తీరా ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో యూరియా లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు రాస్తారోకో ధర్నాకు దిగారు. ప్రాథమిక సహకార కేంద్రం కు వచ్చిన యూరియా పక్కదారి పట్టించారని రైతులు ఆరోపించారు. దానితో రైతులు ఆగ్రహించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. స్థానిక శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి రైతులను సముదాయించారు. రైతులకు యూరియా ఇచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు అని రైతులు ఆవేదన చెందారు. సీజన్ దాటిపోతున్నందున వెంటనే యూరియా ఇవ్వాలని రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మండలంలోని వివిధ గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు.

మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం

# అందజేసిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

– లచ్చిరెడ్డిగూడెం ఉప్పరి ఆంజనేయులు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని నవాబు పేట్ గ్రామానికి చెందిన బంగారి నాగరాజు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అకాల మరణం విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి లచ్చిరెడ్డి గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువ నాయకులు ఉప్పరి అంజన్న ముదిరాజ్ తన సొంత నిధుల నుండి తక్షణ ఆర్థిక సహాయం 5,000 వేల రూపాయలు వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని కల్పించి లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఉప్పరి అంజన్న మిత్రబృందం శాగ సుధాకర్ రెడ్డి, బండ నాగరాజు, ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబు పేట్ గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లింక్ టెక్నాలజీస్తో అవగాహనా

# ఒప్పందం కుదుర్చుకున్న ఇంజినీరింగ్ కళాశాల



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 8..(సాక్ష్యం)** ....ఇకముందు ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మిషన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా అనలిటిక్స్ రంగాలలో నైపుణ్యాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఏఐ లింక్ టెక్నాలజీస్ సంస్థతో ఓయూ ఇంజనీరింగ్ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. విద్యార్థులను అత్యాధునిక నైపుణ్యాలతో పరిశ్రమలకు అవసరమైన నిపుణులుగా తీర్చిదిద్దడమే ఈ ఒప్పందం లక్ష్యం ఇరుపక్షాల నుంచి సంబంధిత అధికారులు అవగాహనా ఒప్పందంపై సోమవారం సంతకాలు చేశారు. దీని ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సర్టిఫికెట్ ప్రోగ్రామ్లు, హ్యాండ్స్ ఆన్ వర్క్షాప్లు, ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించనున్నారు. ఏఐ, ఎంఎల్, డేటా అనలిటిక్స్ వంటి అప్లికేషన్స్లో విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించనున్నారు. దీనిద్వారా విద్యార్థులు సైద్ధాంతిక జ్ఞానంతో పాటు అనుభవాత్మక నైపుణ్యాన్ని సైతం పొందే అవకాశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మంగు, ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, ఏఐ లింక్ టెక్నాలజీస్ డైరెక్టర్ సందీప్ వోలాం, ప్రతినిధులు శుభం లాల్, పూర్వ శ్రీవాస్తవ, ప్రొఫెసర్ ఎల్ శివరామకృష్ణ, ప్రొఫెసర్ డి. రామకృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా బండ కార్తీకచంద్రారెడ్డి



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 8 (సాక్ష్యం )** సికింద్రాబాద్ నియోజకవర్గ%శీ% తార్నాక ప్రాంతానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు తెలంగాణ రాష్ట్ర బిజేపి పూర్తి స్థాయి కమిటీనీ ప్రకటించారు. ఇందులో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కార్తీకరెడ్డికి అవకాశం కల్పించారు. మాజీ మేయర్ గా బిజేపిలో చేరిన నాటి నుంచి పార్టీని నమ్ముకుని అంకిత భావంతో పని చేస్తున్న బండ కార్తీకరెడ్డి సేవలను పార్టీ జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం గుర్తించి సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు తార్నాక, సికింద్రాబాద్ నియోజక వర్గం బిజేపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉప్పల్ ఆర్టీసీ వర్క్ షాప్

## కార్మికులను కరీంనగర్‌కు బదిలీ చేయడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి



**ఉప్పల్, సెప్టెంబర్ 8 ( సాక్ష్యం)** ఉప్పల్ వర్క్ షాప్ కార్మికులను కరీంనగర్ కు ట్రాన్స్ఫర్ చేస్తున్న విషయంపై ఆర్టీసీ మేనేజ్మెంట్ రిక్వెస్ట్ గా తెలియజేస్తున్నామని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ తరపున ఉప్పల్ వర్క్ షాప్ యధావిధిగా ఉప్పల్లోనే ఉండాలని ఒకవేళ మేనేజ్మెంట్ కార్మికుల మనోభావాలు దెబ్బ తీయకుండా చూడాలని ఇక్కడ రిక్రూట్మెంట్ అయినటువంటి కార్మికులని కరీంనగర్కు పంపించడం వల్ల వారి భార్యా పిల్లలతో పాటు అమ్మానాన్నలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య సమస్యలు కూడా రావచ్చని ఉప్పల్ లో ఉన్న వర్క్షాప్ వల్ల ఇటు హైదరాబాద్ జోన్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కి ఎంతో అనుకూల వాతావరణంలో ఉండడం వల్ల చాలా అనుకూలంగా రెండు జోన్లలో ఉన్నటువంటి డిపోలోకి అన్ని విధాలుగా ప్రతి విషయంలో ఉప్పల్ వర్క్ షాప్ ముందు ఉండడం ఇక్కడి నుంచి ఇంజన్లు గాని గేర్ బాక్స్ లు గాని మిగతా స్పేర్ పార్ట్స్ అన్ని కూడా ఈ క్కడినుంచి సప్లై చేస్తూ ఉన్నది కాబట్టి మేనేజ్మెంట్ ఉప్పల్ వర్క్ వర్క్ షాప్ ని రెండు ముక్కలుగా చేయాలని ఆలోచన విరమించుకోవాలని కోరుతన్నామని చెప్పారు. మేనేజ్మెంట్ ఇచ్చినటువంటి సర్కులర్ ని రద్దు చేయాలని కోరుతున్నాం స్టాఫ్ చిల్డ్రన్స్ ని కన్సల్టెడ్ పే సుకున్న వారినందరినీ రెగ్యులర్ ప్రతిపాదికన చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు రావాల్సినటువంటి 2017 పే స్కేల్ సంబంధించినటువంటి బకాయిలను అలవెన్స్ తో సహా చెల్లించాలి 2021 కి రావాల్సినటువంటి పేస్కేల్ వెంటనే ప్రకటించాలని రిటైర్మెంట్ అయినటువంటి కార్మికులకు 2025 సెప్టెంబర్ వరకు అన్ని విధాలుగా వారికి రావాల్సిన బకాయిలను క్లియర్ చేయాలని కోరుతున్నామని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారు వారిని ఆందోళన చెయ్యనీయకుండా చూడాల్సిన బాధ్యత మేనేజ్మెంట్ ది ఇటు ప్రభుత్వానికి మేనేజ్మెంట్ పై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జీవీకే యాదవ్, సుద్దాల సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ పాల్గొన్నారు.

# తహశీల్ధార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం




**నర్సంపేట సెప్టెంబర్ 8 ( సాక్ష్యం న్యూస్ -9) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి తహశీల్ధార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కలకలం రేగింది. అక్కడ జూనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న కల్పన కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించడంతో సంచలనంగా మారింది. సమాచారం తెలిసిన వెంటనే తోటి సిబ్బంది ఆమె చేతిలోని డబ్బా లాక్కొని, తహసీల్దార్ సొంత వాహనంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై వివిధ వాదనలు వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం మేరకు, కల్పన గతంలో మండలానికి చెందిన కొంతమంది బంధువులకు సొమ్ము అప్పుగా ఇచ్చినట్లు, అయితే సంవత్సరాలు గడిచినా తిరిగి ఇవ్వలేదని చెబుతున్నారు. డబ్బులు అడిగిన కారణంగా అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి కల్పనపై ఆక్షేపణలు చేస్తూ ఇలాంటి వ్యక్తి నల్లబెల్లిలో ఎలా పనిచేస్తోంది? అంటూ పై అధికారులకు ఫిర్యాదు చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురైన కల్పన, ఆఫీసులోనే ఆత్మహత్య ప్రయత్నం చేసిందనే చర్చ నల్లబెల్లి మండలంలో జోరందుకుంది. ఆత్మహత్యకు ముందు కల్పన చేతిలో సూసైడ్ కు సంబంధించిన ఉత్తరాన్ని తోటి ఉద్యోగులు గమనించారని, ఆ లేఖ ద్వారా ఆత్మహత్యకు అసలు కారణాలు తెలుస్తాయని స్థానికులు భావిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు వెలుగులోకి రావాలంటే అధికార విచారణ ముగిసే వరకు వేచి చూడాలని పోలీసులు తెలిపారు.

# రైతుల నుండి పరిశ్రమల కోసం బలవంత భూసేకరణ చేయొద్దు

– పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి – వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



**కొండాపూర్ (సాక్ష్యం )** తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి శాఖ విముక్తి కోసం జరిగిన పోరాటంలో 10 లక్షల భూమిని పంచారు. అట్లాంటి భూమిని స్ఫూర్తి తీసుకొని మునిదోనిపల్లిలో సర్వ నెంబర్ 92 లో గల సుమారు భూమి 293 ఎకరాల భూమిని 277 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. గ్రామపంచాయతీ నోటీసు నోటీసు బోర్డులో రైతుల పేర్లు అవకతవకలు ఉన్నాయి. కబ్జాలల్లో ఉండి కాస్తులల్లో వారికి కూడా ఇష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు వారి కూడా ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యులు గోపాల్, శ్రీనివాస్, మానయ్య, రామచంద్రి, శీను,రైతులు కమల్ రెడ్డి,నర్సింలు, మందుల మల్లయ్య లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10వ తేదీన జరిగే కంటోన్మెంట్

## వాణి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి బోయిన్ పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో ఈనెల 10 వ తేదీ బుధవారం నాడు జరిగే "కంటోన్మెంట్ వాణి" కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీగణేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఈ "కంటోన్మెంట్ వాణి" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇంజనీరింగ్ ,పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ , హెల్త్ డిపార్ట్మెంట్స్ అధికారులు, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో, కంటోన్మెంట్ బోర్డు లోని అన్ని డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొంటున్నారని, ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం సులువు అవుతుందని, కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# 214.370 కిలోల గంజాయి పట్టివేత

– నిందితుడు మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తింపు



**హన్మకొండ సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్ ) :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామ జాతీయ రహదారిపై 214.370 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు సోమవారం ఏసీపీ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏసీపీ వెంకటేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎస్సై పస్తం శ్రీనివాస్ వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రకు చెందిన శివ సింగ్ కారులో ఖమ్మం నుంచి వస్తున్నాడు. ఈ నేపథ్యంలో పోలీసులను చూసిన ఆయన కారు వెనక్కి తిప్పేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితుడిని విచారించగా గంజాయిని తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. పట్టుబడిన గంజాయి 214.370 కిలోలతో పాటు మూడు సెల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై శ్రీనివాస్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్ పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు పడిగాపులు





**దేవరకద్ర సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** దేవరకద్ర మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు పడిన కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగల్ విండో కార్యాలయం వద్ద తెల్లవారుజామున రైతులు ఏరియా కోసం భారీ ఎత్తున క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్క రైతు ఒకటి రెండు లేదా యూరియా బస్తాలు తీసుకొని వెళ్లడం జరుగుతుంది. గత వారం రోజుల నుంచి యూరియా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం స్పందించి సోమవారం సొసైటీ కి యూరియా మంజూరు కావడంతో రైతులు ఉదయం నుంచి బారులు నిలబడ్డారు యూరియా కోసం రైతన్నల ఆవేదన ఇంత అంత కాదు. ప్రభుత్వం వెంటనే యూరియా మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంపీడీవో








**దేవరకద్ర సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** మండల పరిధిలోని కోయిల్ సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 అండర్ 17,69 వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల పై ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం, నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులువిద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

- సమస్యలను సత్వరమే పరిష్కరించడం మా బాధ్యత
- జిల్లా ఎస్పీ డి జానకి





**మహబూబ్ నగర్ బ్యూరోసెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి మొత్తం 18 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి. జానకి స్వీకరించారు ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ లో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా చేయాలని తెలిపారు. చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం నుండి వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని అన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరగేలా కట్టుబడి ఉంటామని పారదర్శకతతో పనిచేయడం పోలీస్ విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 44 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు లైఫ్ జాకెట్‌లు పంపిణీ చేసిన ఎస్సై నందీకర్



**మల్దకల్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామంలో ఉన్న రిజర్వాయర్‌లో జీవనోపాధి మత్స్యకారులకు సోమవారం మల్దకల్ ఎస్సై నందీకర్ లైఫ్ జాకెట్లనుపంపిణీ చేశారు. స్వంత ఖర్చులతో పదివేల రూపాయలతో నాణ్యతమైన లైఫ్ జాకెట్ లను తీసుకొని తాటికుంట రిజర్వాయర్ దగ్గరికి చేరుకొని చేపల వేటగాళ్లకు లైఫ్ జాకెట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నందీకర్ మాట్లాడుతూ,గత వారం క్రితం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు, సంధ్య దంపతులు జీవనోపాధి నిమిత్తమై చేపల వేటకై వెళ్లిన సమయంలో వారికి లైఫ్ జాకెట్ లు లేకపోవడంతో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. అదేవిధంగా చేపల వేట కై వెళ్లిన సమయంలో నీటి ప్రవాహాన్ని గమనించి జాగ్రత్తగా వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ తిప్పారెడ్డి, ఇస్మాయిల్, హెూంగార్డు శ్రీను, మత్స్యకారులు గోపాల్, కుర్వ వెంకటన్న, బడెన్న, భీముడు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేకతార్

- కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ఫర్టిలైజర్ యాజమాన్యులు - కొందరు అధికారులు ఫర్టిలైజర్ డీలర్లకు కొమ్ముకాస్తున్నారు
- రైతుల దగ్గర నుంచి దొరికినంత దోచుకుంటున్నారు - రైతుల అరిగోస అధికారులకు పట్టదా





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** కలెక్టర్ ఆదేశాలు బెకతార్ కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూహో కొందరు అధికారులు ఫర్టిలైజర్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నారు. గత నెల 29 తేదీనాడు జిల్లావ్యాప్తంగా ఫర్టిలైజర్ యజమాన్యాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఫర్టిలైజర్ యాజమాన్యులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా ఎమ్మార్పీ రేటు కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయరాదని ఫర్టిలైజర్ యజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ ఆదేశాలను పాటించకుండా తుంగలో తొక్కుతూ ఎం. ఆర్. పి. రేటు 266 రూపాయలు ఉంటే దానికి అదనంగా 270. 280. 300 వందల రూపాయల వరకు జిల్లా వ్యాప్తంగా కొందరు ఫర్టిలైజర్ యాజమాన్యులు ఇష్ట రాజ్యాంగ రైతుల దగ్గర నుంచి దొరికినంత దోచుకుంటూ రైతుల కడుపు కొడుతున్నారు.వివిధ మండలాలలో అగ్రికల్చర్ ఏవోలు ఏ ఈ ఓ లు ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కోరడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి తమ తమ పొలాలలో వరి నాట్లు వేసుకున్నారు కానీ వారికి సకాలంలో యూరియా దొరకక వేసిన వరి నాట్లకు రకరకాల తెగులు వచ్చి రోగాల బారిన పడి వేసిన పంట దిగుబడి రాకపోవచ్చునేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఫర్టిలైజర్ షాపుల దగ్గర రాత్రి పగలు తేడా లేకుండా నిద్రాహారాలు మాని అక్కడే నిలిచి ఉంటున్నారు. కానీ వారికి యూరియా మాత్రం సకాలంలో అందడం లేదనిహో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా అందియాలని పలుమార్లు విన్నవించిన వాటికన్నిటికీ విరుద్ధంగా ఫర్టిలైజర్ యజమాన్యాలు పాటించడం లేదని అన్నారు. కొందరు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను ఓపెన్ చేసి ఇష్ట రాజ్యాంగా రైతుల కడుపు కొడుతూ దొరికినంత దోచుకుంటూ యూరియా అమ్ముకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో గ్రామాలలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులు ఓపెన్ చేసి ఇష్టరాజ్యంగా యూరియా అనుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

యూరియా అక్రమాలకు పాల్పడి రైతుల కడుపు కొడితే చర్యలు తప్పవు
డి ఏ ఓ. వెంకటేష్.

యూరియా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డి ఏ ఓ వెంకటేష్ అన్నారు. ఎం ఆర్ పి రేటు కంటే అదనంగా వసూలు చేస్తే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సీ రద్దు చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ యూరియా సరఫరా చేయాలని ఆయన తెలిపారు.

## దేవరకద్రలో అక్షరాస్యత ర్యాలీ



**దేవరకద్ర సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం దేవరకద్ర పట్టణంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దేవరకద్రలోని మార్కెట్ యార్డు నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీని యంపిడిఓ శ్రీనివాస్ రావు, మండల విద్యాధికారి బలరాం లు లాంఛనంగా ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు సంపూర్ణ అక్షరాస్యత ను సాధించాలని కోరుతూ దేవరకద్ర లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ర్యాలీ దారి పొడవున విద్యార్థులు సంపూర్ణ అక్షరాస్యత పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యం పి డి ఓ శ్రీనివాస్ రావు, యం ఈ ఓ బలరాంలు మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత ను సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. వయోజనలు అందరూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ యం లు నాగేంద్రమ్మ, రామలింగం, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం.. మహా దానం..



**దేవరకద్ర సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన నాగిరెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అని దానిలకన్నా అన్నదానం మహా గొప్పది అని అర్చకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు నాగభూషణ్ పాలక మండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎమ్‌ల భద్రతలో నిర్లక్ష్యం వహించారాదు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** ఈ.వి.ఎమ్ ల భద్రతంలో నిర్లక్ష్యం వహించరాదనీకలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈ.వీ.ఎం గోడౌన్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను అధికారికంగా తెరిచి గోడౌన్‌లో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.మొదటగా గోడౌన్‌లో భద్ర పరచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు మరియు ఇతర ఎన్నికల పరికరాలను గదుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి భద్రతను నిర్ధారించేందుకు అక్కడ అమర్చిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.గోడౌన్ భద్రతా సిబ్బందిని క్రమం తప్పకుండా నియమించడం,రౌండ్-ది-క్లాక్ పహారా ఏర్పాటు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు.అలాగే ఎన్నికల సామాగ్రి రవాణా,నిల్వ,భద్రత వంటి ప్రతి అంశంపై అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గోడౌన్ చుట్టుపక్కల సీసీటీవీ పర్యవేక్షణను పెంచడం, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సకాలంలో పరికరాల మెయింటెనెన్స్ చేపట్టాలని సూచించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిజెపి నాగేంద్ర గౌడ్ బిఆర్ఎస్ వెంకటయ్య వైఎస్ఆర్పిపి హుస్సేన్ బీఎస్పీ రామకృష్ణ సిపిఐ శివ శంకర్ టిడిపి బాలకృష్ణ తదితరులుసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎలెక్టోరల్ జాబితా రూపొందించేందుకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్) :** త్వరలో జరుగబోయే ఎంపీటీసీ/జడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఎలెక్టోరల్ జాబితా రూపొందించేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయినావేశం నిర్వహించారు. త్వరలో జరుగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 6న ముసాయిదా ఎలెక్టోరల్ రోల్ ప్రకటించడం జరిగిందని, ఓటరు జాబితాను అని గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. సెప్టెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు ప్రకటించిన ఎలెక్టోరల్ రోల్ పై అభ్యంతరాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం కల్పించడం జరిగింది. వనపర్తి జిల్లా లో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 382295 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 190068 ఓటర్లు కాగా మహిళలు 192223 ఇతరులు 4 మంది ఉన్నారు. జిల్లాలో 133 మంది ఎంపీటీసీలు, 15మంది జడ్పీటీసీల ను ఎన్నుకోవడం జరుగుతుందని ఇందుకోసం 268 గ్రామ పంచాయతీలు, 2436 వార్డులు, 283 లొకేషన్లలో 657 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మొదటి విడతలో వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండవ విడతలో జిల్లాలోని మిగిలిన 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో 1370 మంది రెండు చోట్ల ఓట్లు ఉన్నవిగా గుర్తించడం జరిగిందని, అదేవిధంగా ఇప్పటివరకు 800 వరకు చనిపోయిన వారి పేర్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ లోపు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించి శుద్ధమైన ఎలెక్టోరల్ రోల్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తమకు ముందుగానే ఓటరు జాబితా ఇవ్వాలని, అదేవిధంగా సమావేశం మినిట్స్ కాపీని అందజేయాలని కోరారు. జడ్పీ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ రామ మహేశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల నుండి బిఆర్ఎస్ నుండి గట్టు యాదవ్, బిజెపి నుండి డి నారాయణ, సిపిఐ ఎం నుండి ఎండి జబ్బార్, ఎంఐఎం నుండి ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమిలో ప్రభుత్వం అసైన్మెంట్ చేసిన భూమిని గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సాక్ష్యం న్యూస్)** అటవీ శాఖ గెజిట్, సెక్షన్ - 4 ప్రకారం వనపర్తి జిల్లాలో అటవీ భూమిలో ప్రభుత్వం ద్వారా ఏమైనా అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ తో సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ గెజిట్ ప్రాకారం అదేవిధంగా సెక్షన్ - 4 ప్రకారం గుర్తించిన అటవీ శాఖ భూమిలో ఇతరత్రా ఎలాంటి నిర్మాణాలు లేదా ఇతరులకు అప్పగించడానికి వీలు లేదని తెలిపారు. జిల్లాలోని అటవీ భూమిలో ఎక్కడైనా పొరపాటున అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని సర్వే నెంబరుతో సహా గుర్తించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఫారెస్ట్ అధికారితో పాటు ఆర్డీఓ, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత తహసిల్దార్ తో కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ భూమిలో అసైన్మెంట్ చేసి ఉంటే గుర్తించి అట్టి పూర్తి వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి జిల్లాలో సెక్షన్ - 4 ప్రకారం ఉండాల్సిన అటవీ భూమిలో కొన్నచోట్ల తక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ భూమి చూపిస్తున్నారని వీటిని సరి చేసి సర్వే ప్రకారం అటవీ శాఖకు ఉండాల్సిన భూమిని గుర్తించి ఇవ్వాల్సిందిగా కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్ బాలకృష్ణ, ఆర్ అండ్ బి నుండి డి. ఈ, సెక్షన్ సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.



# 2025 యూఎస్ ఓపెన్ విజేతగా అల్కరాజ్

**రూ.44 కోట్ల ప్రైజ్ మనీ సొంతం**
**రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం**
**జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్**

యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్‌ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్‌కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది. అయితే, ప్రైజ్ మనీలో ఇంత పెరుగుదల ఎందుకు? అల్కరాస్‌కు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వచ్చింది?అయితే ప్రైజ్ మనీ పెరుగుదలకు కారణం టోర్నమెంట్ ప్రారంభానికి ముందే ప్రైజ్ మనీని పెంచడం. గత సంవత్సరం వరకు యూఎస్ ఓపెన్‌లో విజేతకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు 31.74 కోట్ల రూపాయలు) లభించేవి. కానీ 2025లో ఈ ప్రైజ్ మనీని 39 శాతం పెంచి 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్ల రూపాయలు) చేశారు. అల్కరాస్‌కు ఈ భారీ మొత్తమే లభించింది. రన్నరప్ అయిన యానిక్ సిన్నర్‌కు దానిలో సగం అంటే, సుమారు 22 కోట్ల రూపాయలు లభించాయి. విజయం అనంతరం అల్కరాస్ మాట్లాడుతూ %-% 'నేను ఇప్పుడు నా కుటుంబం కంటే సిన్నర్‌ను ఎక్కువగా చూస్తున్నాను. అతనితో కోర్ట్, లాకర్‌రూమ్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది' అని నవ్వుతూ అన్నాడు. తన శిష్యుడు అద్భుతంగా ఆడాడని కోచ్ జువాన్ కార్లోస్ ఫెర్రెరో ప్రశంసించగా, అల్కరాజ్ కూడా 'నేను పర్ఫెక్ట్‌గా ఆడాను. సిన్నర్‌ను ఓడించాలంటే ఇలాగే ఆడాలి' అని వ్యాఖ్యానించాడు.సిన్నర్ మాత్రం 'అతను నన్ను మించిపోయాడు. నేను చేయగలిగినంత చేశాను కానీ అతను కీలక సమయాల్లో తన స్థాయిని పెంచుకున్నాడు' అని అన్నాడు.అల్కరాజస్ ప్రతి అద్భుత షాట్‌కి ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఒక అద్భుత వాలీ తర్వాత అల్కరాజ్ కూడా స్వయంగా 'వావ్!' అంటూ చిరునవ్వు చిందించాడు. మరోసారి చేసిన ఓవర్‌హెడ్ స్మాష్ స్టేడియంలో హొరెత్తించింది. సిన్నర్ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ రాకెట్‌ను నేలపైకి విసరడం, నిరాశ చూపించడం కనిపించింది. మొత్తంగా, గత రెండు సీజన్లలో సిన్నర్ ఇతర ఆటగాళ్లపై 109-4 రికార్డు ఉన్నా, అల్కరాజ్‌పై మాత్రం 1-7 వెనుకబడి ఉన్నాడు. వింబుల్డన్‌లో ఓడిన తర్వాత, యూఎస్ ఓపెన్‌లో గెలిచి 'నా కెరీర్‌లోనే అత్యుత్తమ టోర్నమెంట్ ఇది' అని అల్కరాస్ ఆనందం వ్యక్తం చేశాడు.



# దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ భారీ విజయం

**342 పరుగుల తేడాతో విక్టరీ**
**ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్‌ల్లో అతిపెద్ద విజయం**

సౌతాంప్టన్‌లో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లాండ్ టీమ్ అద్భుత ప్రదర్శన చేసింది. దక్షిణాఫ్రికాపై 342 పరుగుల తేడాతో గెలిచి ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్‌ల్లో అతిపెద్ద విజయం సాధించింది. ఈ విజయంతో 2023లో భారత్ శ్రీలంకపై నమోదు చేసిన 317 పరుగుల రికార్డును ఇంగ్లాండ్ చెరిపేసింది. అంతేకాదు ఈ మ్యాచ్ కారణంగా రికార్డుల మోత మోగిపోయాయి. ఆరంభంలో జేమీ స్మిత్ (62), బెన్ డకెట్ (31) వేగంగా రన్స్ చేశారు. ఆ తర్వాత జోరూట్, జెకబ్ బెతెల్ జత కట్టి 182 పరుగుల భాగస్వామ్యం అందించారు. 21 ఏళ్ల బెతెల్ (110) తన తొలి శతకం నమోదు చేసి రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. రూట్ తన 19వ సెంచరీ (106) సాధించాడు. చివర్లో జోస్ బట్లర్ (62 నాటౌట్, 32 బంతుల్లో) దుమ్మురేపడంతో ఇంగ్లండ్ 414 పరుగులు సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు 414 పరుగులు చేసింది. జేమీ స్మిత్ వేగవంతమైన అర్ధశతకం సాధించగా, బెన్ డకెట్ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత జో రూట్, జెకబ్ బెతెల్ కలిసి 182 పరుగులు తీశారు. రూట్ తన 19వ సెంచరీని నమోదు చేయగా, 21 ఏళ్ల బెతెల్ తన తొలి అంతర్జాతీయ శతకంతో రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. చివర్లో జోస్ బట్లర్ 32 బంతుల్లో 62 పరుగులు చేసి జట్టు స్కోరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాడు. భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా పూర్తిగా కుప్పకూలింది. కెప్టెన్ బవుమా గాయంతో ఆడలేకపోవడం జట్టుకు పెద్ద మైనస్ అయ్యింది. ఆర్చర్, కార్స్ మెరుపు బంతులకు టాప్ ఆర్డర్ బోల్తా కొట్టగా, అదిల్ రషీద్ స్పిన్‌తో టెయిల్‌ఎండర్లను చిత్తు చేశాడు. మొత్తం మీద దక్షిణాఫ్రికా 72 పరుగులకే ఆలౌటై తమ రెండో కనిష్ఠ స్కోరు నమోదు చేసింది. సిరీస్‌ను 2%-%1తో దక్షిణాఫ్రికా గెలిచినా, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చారిత్రక విజయం సాధించింది. ఈ భారీ విజయంపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన రీతిలో కామెంట్స్ పెడుతున్నారు. ఈ ఘనవిజయం తర్వాత అభిమానులు 'జో రూట్ క్లాస్ తిరిగి వెలుగుచూసింది', 'జెకబ్ బెతెల్ భవిష్యత్ స్టార్', 'జోఫ్రా ఆర్చర్ ఆగ్రహం చూడటానికి మజాగా ఉంది' అంటూ కామెంట్లు చేశారు. కొందరు '342 పరుగుల తేడా అంటే ఊహించలేనిది, ఇదే నిజమైన బాజ్‌బాల్' అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.



# దుమ్మురేపిన తెలుగు టైటాన్స్..

ప్రొకబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది. ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన తెలుగు టైటాన్స్ వరుసగా రెండు విజయాలను నమోదు చేసింది. కెప్టెన్ విజయ్ మాలిక్(11), ఆల్‌రౌండర్ భరత్ హుడా(12) అసాధారణ ప్రదర్శనతో తెలుగు టైటాన్స్ విజయాల బాటపట్టింది. ఆదివారం వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 44-34 తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తు చేసింది. విజయ్ మాలిక్, భరత్ హుడాతో పాటు చేతన్ సాహు(5), డిఫెండర్ అంకిత్(5) మెరుగైన ప్రదర్శన చేశారు. బెంగాల్ వారియర్స్ కెప్టెన్ దేవాంక్(13), డిఫెండర్స్ నితీష్ కుమార్(6), ఆషిష్(5) రాణించినా ఫలితం లేకపోయింది. మరో ఎండ్‌లో వారికి సహకారం లభించలేదు. మ్యాచ్ ఆరంభం నుంచే తెలుగు టైటాన్స్ ఆధిపత్యం చెలాయించింది. మ్యాచ్ తొలి రైడ్‌లోనే దేవాంక్‌ను పట్టేసి పాయింట్స్ ఖాతా తెరిచింది. అదే జోరులో బెంగాల్ వారియర్స్‌ను ఆలౌట్ చేసింది. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి తెలుగు టైటాన్స్ 23-14 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో బెంగాల్ వారియర్స్ పుంజుకున్నా.. తెలుగు టైటాన్స్ ఆధిక్యాన్ని కాపాడుకుంది. ఇరు జట్లు చెరోసారి ఆలౌటయ్యాయి. కానీ ఫస్టాఫ్‌లో లభించిన భారీ ఆధిక్యం తెలుగు టైటాన్స్‌కు కలిసొచ్చింది.ఉత్కంఠగా సాగిన రెండో మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 36-35 తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. ఆఖరి రైడ్‌లో జైపూర్ రైడర్ నితిన్ కుమార్ చేసిన తప్పిదం ఆ జట్టు కొంపముంచింది. మ్యాచ్ చివరి రైడ్‌లో నితిన్ కుమార్ పాప్ లైన్ క్రాస్ చేయకుండానే వెనుదిరిగాడు. దాంతో సూపర్ ట్యాకిల్ కింద దబాంగ్ ఢిల్లీకి రెండు పాయింట్స్ లభించాయి. నితిన్ కుమార్ తప్పిదంతో దబాంగ్ ఢిల్లీ ఒక్క పాయింట్ తేడాతో గెలిచింది. ఈ ఆఖరి రైడ్‌లో నితిన్ కుమార్ పాప్ లైన్ క్రాస్ చేసినా.. జైపూర్ పింక్ పాంథర్స్ గెలిచేది. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది.

మ్యాచ్ ఒత్తిడిని తట్టుకోలేకనే నితిన్ కుమార్ ఈ తప్పిదం చేశాడు. విచిత్రం ఏంటంటే జైపూర్ పింక్ పాంథర్స్ తరఫున టాప్ స్కోరర్ నితిన్ కుమార్(14) కావడం విశేషం. అతనికి తోడుగా సాహిత్ సత్వాల్ రాణించాడు. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ 21 పాయింట్స్‌తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ ఆరంభం నుంచి జైపూర్ పింక్ పాంథర్స్ ఆధిపత్యం చెలాయించింది. ఫస్టాఫ్‌లో ఢిల్లీని ఒకసారి ఆలౌట్ చేసిన జైపూర్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 20-15తో ఆధిక్యంలో నిలిచింది. అయితే సెకండాఫ్‌లో దబాంగ్ ఢిల్లీ దుమ్మురేపింది. దాంతో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. కానీ ఆఖరి రైడ్ దబాంగ్ ఢిల్లీకి కలిసొచ్చింది.

# టీమిండియాకు షాకింగ్ ఓటమి ఇచ్చేందుకు తొడకొట్టిన పసికూన..?

ఆసియా కప్ 2025లో మరో ట్రోఫీ గెలిచేందుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. టోర్నమెంట్ మంగళవారం (సెప్టెంబర్ 9) ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక రోజు అంటే బుధవారం నాడు భారత జట్టు తన మొదటి మ్యాచ్‌ను యూఏఈ తో ఆడనుంది. 14వ తేదీన, పాకిస్తాన్ తో, 19వ తేదీన ఒమన్ తో తలపడనుంది. టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలుచుకునేందుకు భారత జట్టు ఓ బలమైన పోటీదారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగితంపై మిగతా జట్లు జట్లు బలహీనంగా కనిపిస్తున్నాయి. కానీ క్రికెట్‌లో ఎప్పుడైనా అపజయాలు జరగవచ్చు. ముఖ్యంగా దిగ్గజ జట్లకు కూడా ఊహించని షాక్ తగలవచ్చు. ఇప్పటికే ఇలాంటి ఓటముల బారిన పడిన జట్లు కూడా ఉన్నాయి. ఓమన్ ఆల్ రౌండర్ సుఫియాన్ మహమూద్ తన జట్టు ఆసియా కప్‌లో కొన్ని ఆటుపోట్లను సృష్టించగలదని నమ్ముతున్నాడు. ఆసియా కప్‌లో తొలిసారి పాల్గొంటున్న ఓమన్ జట్టు సెప్టెంబర్ 12న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఓమన్ సెప్టెంబర్ 15న యూఏఈతో, సెప్టెంబర్ 20న భారత్‌తో తలపడనుంది. మహమూద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన జట్టు ప్రత్యర్థులకు సమస్యలు సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. "ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడుతున్నప్పుడు, నిర్భయంగా ఉండాలి. ఎందుకంటే కోల్పోవడానికి ఏమీ లేదు. మీ ప్రతిభను ప్రదర్శించడానికి, మీరు భయాన్ని అధిగమించాలి. మనం పాకిస్తాన్ వంటి భారీ జట్లతో మ్యాచ్‌లు ఆడాలని మహమూద్ నొక్కి చెప్పుకొచ్చాడు. ఆసియా కప్ గురించి



ప్రస్తుతం ఆడుతున్నట్లుగా, మంచి క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, మనం నిరాశను కూడా ఎదుర్కోగలమని నేను నమ్ముతున్నాను. ఇది ఒక పెద్ద ప్రకటనలా అనిపించవచ్చు, కానీ ఈ టోర్నమెంట్‌లో మేం బలమైన ప్రభావాన్ని చూపగలమని నాకు పూర్తిగా నమ్మకం ఉంది" అని ఆయన అన్నారు. గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్ తర్వాత ఓమన్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్ట్ వివాదాల కారణంగా వారి మొదటి ఎంపిక ఆటగాళ్లలో ఎక్కువ మంది అందుబాటులో లేరు. కాబట్టి, ఆసియా కప్‌లో ఓమన్ రెండవ శ్రేణి జట్టును కలిగి ఉంటుంది. ఈ టోర్నమెంట్ వారికి చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా భారత్, ఓమన్ కెప్టెన్ జితేంద్ర సింగ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు. ఇది తనకు భారతదేశంలోని కొంతమంది అత్యుత్తమ స్టార్లతో సంభాషించే అవకాశాన్ని ఇస్తుంది. గత సంవత్సరం పురుషుల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో అభిషేక్ శర్మతో ఆడాడు. శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్‌లను మళ్ళీ కలవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఆటగాళ్లతో సంభాషించాలని, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని, వారు తమ ప్రణాళికలను ఎలా సిద్ధం చేస్తారో, అమలు చేస్తారో తెలుసుకోవాలని కోరుకుంటున్నానని జితేంద్ర సింగ్ అన్నాడు.

# చరిత్ర సృష్టించిన మహమ్మద్ నవాజ్

పాకిస్థాన్ లెఫ్టార్మ్ స్పిన్నర్ మహమ్మద్ నవాజ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో పాకిస్థాన్ తరఫున హ్యాట్రిక్ సాధించిన తొలి స్పిన్నర్‌గా నిలిచాడు. ఆసియా కప్ 2025 టోర్నీకి సన్నాహకంగా యూఏఈ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్ ఫైనల్లో నవాజ్ ఈ ఫీట్ సాధించాడు. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో మహమ్మద్ నవాజ్(5/19) ఐదు వికెట్ల ప్రదర్శనతో అఫ్గానిస్థాన్ పతనాన్ని శాసించాడు. అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్ 6వ ఓవర్‌లో చివరి రెండు బంతులకు అఫ్గాన్ బ్యాటర్లు దార్విష్ రసూలీ(0), అజ్మతుల్లా ఒమర్జాయ్(0)లను పెవిలియన్ చేర్చిన మహమ్మద్ నవాజ్.. తన మరుసటి ఓవర్ తొలి బంతికి ఇబ్రహీం జద్రాన్(9)ను స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చి హ్యాట్రిక్ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. మహమ్మద్ నవాజ్ కంటే ముందు ఫహీమ్ అష్రాఫ్, మహమ్మద్ హస్నైన్‌లు పాక్ తరఫున టీ20ల్లో హ్యాట్రిక్



సాధించారు. కానీ ఈ ఇద్దరూ పేసర్లే కావడం గమనార్హం. ఓవరాల్‌గా టీ20ల్లో హ్యాట్రిక్ తీసిన 74వ బౌలర్‌గా మహమ్మద్ నవాజ్ నిలిచాడు.మహమ్మద్ నవాజ్(5/19) అసాధారణ ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 75 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 141 పరుగులు చేసింది. ఫకార్ జమాన్(27), సల్మాన్ అఘా(24), మహమ్మద్ నవాజ్(25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాణ్(3/38) మూడు వికెట్లు తీయగా.. ఫజలక్ ఫరూఖీ(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్(2/17) రెండు వికెట్లు తీసాడు. అనంతరం అఫ్గాన్ 66 పరుగులకే కుప్పకూలింది. సెదిఖుల్లా అటల్(13), రషీద్ ఖాన్(17) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. పాక్ బౌలర్లలో మహమ్మద్ నవాజ్‌కు తోడుగా అబ్రర్ అహ్మద్(2/17), సుఫియన్ ముఖీమ్(2/9) రెండేసి వికెట్లు తీసారు. ఈ గెలుపుతో ట్రై సిరీస్‌ను పాక్ సొంతం చేసుకుంది. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన మహమ్మద్ నవాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఆసియా కప్ 2025 ముందు దక్కిన ఈ విజయం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయనుంది.

# సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణం

**సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన**

వన్డే క్రికెట్ చరిత్రలోనే సౌతాఫ్రికా అత్యంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిన జట్టుగా సౌతాఫ్రికా చెత్త రికార్డును నమోదు చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో సౌతాఫ్రికా 342 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. వన్డేల్లో పరుగుల పరంగా ఇంత భారీ తేడాతో ఓడిన జట్టు సౌతాఫ్రికా మాత్రమే. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అసాధారణ ప్రదర్శనతో విజయాన్నందుకొని ఇంగ్లండ్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ గెలుచుకుంది. అలాంటి ఆఖరి వన్డేలో 72 పరుగులకే ఆలౌటైంది.ఈ పరాజయంపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తొలి రెండు వన్డేల్లో గెలిచి ఆఖరి మ్యాచ్‌లో ఘోర



పరాజయాన్ని ఎదుర్కోవడం అత్యంత దారుణమని అసహనం వ్యక్తం చేశాడు. సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణమని చెప్పుకొచ్చాడు.'ఈ ఘోర పరాజయానికి ఎలాంటి సాకులు లేవు. ఈ రోజు మేము బాగా ఆడలేదు. ఇంగ్లండ్ వంటి టాప్ టీమ్‌తో ఆడేటప్పుడు సరిగ్గా ఆడకపోతే మన బలహీనతలు బయటపడుతాయి. ఆస్ట్రేలియాలో కూడా ఇలాగే జరిగింది. అక్కడ కూడా సిరీస్‌ను 2-0తో గెచుకున్న తర్వాత ఆఖరి వన్డేలో 400 పరుగులకు పైగా సమర్పించుకున్నాం. ఇలాంటి మ్యాచ్‌ల్లో మేము పేలవ ప్రదర్శన చేస్తున్నాం. ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదు. ఈ ఓటమి కొంచెం ఇబ్బందికరంగానే ఉంది. బహుశా మా ఆగాళ్లు సిరీస్ గెలిచామనే ఉదాసీనతో ఆడినట్లున్నారు. ఫీల్డింగ్ కూడా మా స్థాయికి తగ్గట్లు లేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌పై ఫోకస్ పెట్టాం. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకాలను ఈ సిరీస్ నుంచి ప్రారంభిస్తాం. ఈ వన్డే సిరీస్‌లో ఘోర పరాజయం ఎదురైనా.. మాకు అనేక సానుకూలాంశాలు ఉన్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో అనుభవం లేని ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేశారు.'అని శుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 414 పరుగులు చేసింది. జోరూట్(100), జాకోబ్ బెతెల్(110) శతకాలతో రాణించారు. అనంతరం సౌతాఫ్రికా 72 పరుగులకే ఆలౌటైంది. జోఫ్రా ఆర్చర్(4/18), ఆదిల్ రషీద్(31/3) సఫారీ పతనాన్ని శాసించారు. బ్రైడన్ కార్స్(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు.

# తెలుగు సినిమా ఖ్యాతిని మరో మెట్టు పైకి తీసుకెళ్లేలా "ఏ మాస్టర్ పీస్" సినిమా రూపొందిస్తున్నాం

శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు పూర్వాజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ, ప్రజయ్ కామత్ నిర్మిస్తున్నారు. "ఏ మాస్టర్ పీస్" సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పిరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. ఈ రోజు "ఏ మాస్టర్ పీస్" షూటింగ్ కవరేజ్ కు మీడియా మిత్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ – "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ ప్రాజెక్ట్ మొదలయ్యేందుకు శ్రీకాంత్ కండ్రేగుల గారు కారణం. ఆ తర్వాత మనీష్ గిలాడ మా చిత్ర ప్రొడక్షన్ లో భాగమై సినిమాను ఇంకో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఈ చిత్రంలో సూపర్ విలన్ గా నటిస్తున్నారు. అరవింద్ కృష్ణ కెరీర్ గురించి మీ అందరికీ తెలిసిందే. "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో సూపర్ హీరోగా ఆయన కనిపిస్తారు. ఈ చిత్ర కథను మన పురాణా ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొంది తయారుచేశాను. దశరథ మహారాజు మంత్రుల్లో ఒకరైన సుమంత్రుడికి శ్రీరాముడు వనవాసం వెళ్తున్న సమయంలో ఒక వరం లభిస్తుంది, ఆ వరం నేపథ్యంగా సూపర్ హీరో క్యారెక్టర్ ను, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి చెందిన ఒక అంశంతో సూపర్ విలన్ పాత్రను క్రియేట్ చేశాం. శ్రీరాముడి త్రేతాయుగానికి, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి, ఇప్పటి కలియుగానికి అనుసంధానిస్తూ సాగే ఒక కొత్త తరహా స్క్రిప్ట్ ను "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో చూస్తారు. అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. అలాగే మనీష్ గిలాడ సూపర్ విలన్ గా ఆకట్టుకుంటాడు. డిఫరెంట్ రోల్స్ లో జ్యోతి పూర్వజ్ నా వైఫ్, ఎంతో బాగా నటించింది. మా టీమ్ అంతా నా వెన్నంటి ఉండి మూవీకి వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుగుతోంది. ఈ కథలో శివుడి నేపథ్యం ఉంటుంది కాబట్టి మేము అనుకున్న వర్క్స్ అనుకున్నట్లు జరిగితే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.



ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యోగి పోసాని మాట్లాడుతూ – "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ తో పాటు వీఫ్ఎక్స్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందిస్తున్నాం. క్లైమాక్స్ షూటింగ్ ఎంత గ్రాండ్ గా చేస్తున్నామో మీకు చూపించాలనే మీడియా మిత్రులను ఇన్వైట్ చేశాం. ఈ భారీ క్లైమాక్స్ ను పక్కా ప్లానింగ్ తో చేస్తున్నాం. ప్రతి టీమ్ మెంబర్ మాకు బాగా సపోర్ట్ చేస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా "ఏ మాస్టర్ పీస్" చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ – "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ పూర్వాజ్ గారికి మనస్ఫూర్తిగా థ్యాంక్స్ చెబుతున్నా. అనివార్య కారణాలతో మా సినిమా షూటింగ్ కొంత ఆలస్యమైంది. నాకు కొన్నిసార్లు గాయాలు అయ్యాయి. దాంతో షూటింగ్ పోస్ట్ పోన్ చేయాల్సివచ్చింది. నాకోసం మా డైరెక్టర్ పూర్వాజ్ గారు చాలా వెయిట్ చేశారు. నాకే కాదు మా టీమ్ లోని చాలా మందికి ఇబ్బందులు ఎదురయ్యాయి. అవన్నీ గుర్తొస్తే నేను ఎమోషనల్ అవుతాను. మనం జీవితంలో ఏదో గొప్పగా సాధించబోయే ముందు ఇలాంటి కష్టాలు వస్తుంటాయని అంటారు. "ఏ మాస్టర్ పీస్" సినిమా తెలుగు సినిమా ఖ్యాతిని పెంచేలా రూపొందుతోంది. మనీష్ గిలాడ మా చిత్రంలో సూపర్ విలన్, కానీ మా సినిమాకు ప్రొడక్షన్ సైడ్ నిలబడ్డ సూపర్ హీరో. జ్యోతి పూర్వాజ్ గారు బాగా నటించారు. మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్ గా మూవీ చేస్తున్నారు. మా టీమ్ అందరికీ థ్యాంక్స్. మీ అందరి సపోర్ట్ మాకు కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

సూపర్ విలన్, ప్రొడ్యూసర్ మనీష్ గిలాడ మాట్లాడుతూ – ఈ రోజు మా సినిమా షూటింగ్ కవరేజ్ కు వచ్చిన మీడియా వారికి థ్యాంక్స్. మా సినిమా ఎంత పెద్ద స్కేల్ లో షూటింగ్ చేస్తున్నామో మీకు చూపించేందుకే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాం. మా "ఏ మాస్టర్ పీస్" మూవీ టీజర్ రిలీజ్ చేసి 14 నెలలు అవుతోంది. ఇప్పుడు క్లైమాక్స్ షూటింగ్ చేస్తున్నాం. అనివార్య కారణాలతో డిలే అయ్యింది. ఈ రోజు రేపటి కల్లా మొత్తం మూవీ షూటింగ్ కంప్లీట్ అవుతుంది. క్లైమాక్స్ కోసం ఓ సాంగ్ షూట్ చేస్తున్నాం. మా ప్రొడ్యూసర్స్ షూటింగ్ మాత్రమే కాదు పోస్ట్ ప్రొడక్షన్ కూడా హై క్వాలిటీతో చేస్తున్నారు. నాలోని సూపర్ విలన్ ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నా మా డైరెక్టర్ పూర్వాజ్ గారికి థ్యాంక్స్. అన్నారు.

హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ మాట్లాడుతూ – నేను రెండేళ్ల కిందట ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చాను. ఆ తర్వాత ఈ సినిమా వల్ల పూర్వాజ్ నా లైఫ్ పార్టనర్ గా మారాడు. "ఏ మాస్టర్ పీస్" సూపర్బ్ స్క్రిప్ట్ తో వస్తోంది. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ డిఫరెంట్ వేరియేషన్స్ లో ఉంటుంది. ప్రేక్షకులు ఒక్కోసారి ఆశ్చర్యపోతారు.
నా కెరీర్ లో నటిగా సంతృప్తినిచ్చిన క్యారెక్టర్ ఇది. మైథాలజీని, సూపర్ హీరో జానర్ ను కలిపి ఒక గొప్ప చిత్రాన్ని డైరెక్టర్ పూర్వాజ్ రూపొందిస్తున్నారు. నేను పేర్లు చెప్పను గానీ తెలుగులో వచ్చిన కొన్ని గొప్ప చిత్రాల సరసన "ఏ మాస్టర్ పీస్" చేరుతుంది. సూపర్ హీరోగా మనం ఎలా ఊహించుకుంటామో అలా అరవింద్ కృష్ణ కనిపిస్తారు. అరవింద్ కృష్ణతో నేను గతంలో ఓ చిత్రంలో నటించాను. మనీష్ గిలాడ సూపర్ విలనీ ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్స్ అందరికీ థ్యాంక్స్. భారీ మేకింగ్ తో "ఏ మాస్టర్ పీస్" రూపొందిస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ శ్రీకాంత్ కండ్రేగుల మాట్లాడుతూ – మలయాళంలో మిన్నల్ మురళీ సినిమా వచ్చాక అలాంటి ఒక సూపర్ హీరో చిత్రాన్ని మనం తెలుగులో ఎందుకు చేయకూడదు అని "ఏ మాస్టర్ పీస్" మొదలుపెట్టాం. మా మూవీకి ఇంధనం పూర్వాజ్ గారు అయితే ప్రాజెక్ట్ మరింత బలాన్నిచ్చింది మాత్రం మెర్జ్ ఎక్స్ ఆర్, మనీష్ గిలాడ. నేను స్లీపింగ్ పార్టనర్ లా ఉన్నాను. ఈ సెట్ చూస్తే మీకు "ఏ మాస్టర్ పీస్" ఎంత భారీస్థాయిలో రూపొందిస్తున్నామో తెలుస్తుంది. హాలీవుడ్ లో కూడా ఉపయోగించని టెక్నాలజీని మా సినిమాకు వాడుతున్నాం. అన్నారు.



## ముంబై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE) చరిత్ర సృష్టించిన నందమూరి బాలకృష్ణ

బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో కలిసి శ్రీ నందమూరి బాలకృష్ణ గారు ముంబై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE) ను సందర్శించారు.ఈ సందర్శన సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ NSE అధికారులు ఆయన గౌరవార్థం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని ఘంటా మోగించే అవకాశం కల్పించారు. ఈ గర్వకారణమైన ఘట్టం స్టాక్ ఎక్స్ఛేంజ్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. శ్రీ నందమూరి బాలకృష్ణ గారు NSEలో ఘంటా మోగించిన మొట్టమొదటి దక్షిణ భారతీయ నటుడు మరియు సినీ ప్రముఖుడు అనే విశిష్ట గౌరవాన్ని పొందారు.
ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనడం, ఒక ప్రముఖ నటుడు మరియు ప్రజా ప్రతినిధిగా ఆయన స్థాయికి లభించిన గుర్తింపుతో పాటు, సినిమా, సేవా కార్యక్రమాలు మరియు కార్పొరేట్ సంస్థలను జాతీయ స్థాయిలో కలిపే ఒక ప్రతీకాత్మక సందర్భంగా నిలిచింది.

## ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని వోకల్ పవర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫ్యాన్ వార్స్, ఫస్ట్ డే ఫస్ట్ షో హంగామా 'పప్పీ షేమ్' సాంగ్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూకా ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే తో తన పెన్ పవర్ చూపించారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ పాట అగ్రస్థానంలో కొనసాగుతోంది. బిగ్గెస్ట్ మ్యూజిక్ హిట్లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు,సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. రామ్ పోతినేని హై-ఆక్టేన్ వోకల్స్, అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్ హైలైట్ నిలిచింది. వివేక్ & మెర్విన్ స్వరపరిచిన ఈ ట్రాక్, ఎనర్జిటిక్ బీట్స్ తో యూత్ అండ్ ఫెస్టివల్ వైబ్‌ను సృష్టిస్తుంది. ఈ పాట రామ్, అతని గ్యాంగ్ తమ అభిమాన స్టార్ చిత్రం విజయంపై ఆనందిస్తున్నప్పుడు, పందెం ఓడిపోయిన యాంటీ-ఫ్యాన్స్‌ను ట్రోల్ చేస్తున్న మూమెంట్ ని ప్రజెంట్ చేస్తోంది. భాస్కరభట్ల క్యాచి లిరిక్స్ తో వినోదాన్ని, అభిమానుల జ్ఞాపకాలను అద్భుతంగా అందించారు. ఈ ట్రాక్ ముఖ్యంగా ఫస్ట్ డే ఫస్ట్ షో (FDFS) మ్యాడ్ నెస్ ని ప్రజెంట్ చేసింది. ఇది రామ్ అభిమానులకే కాకుండా ప్రతి స్టార్ అభిమానులకు ఒక వేడుకగా మారింది.



రామ్ పోతినేని తొలిసారిగా పాడిన ఈ సాంగ్ లో ఆయన వోకల్స్ ఎనర్జీ, ఫన్, వైబ్, కరిజ్మా పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎనర్జిటిక్ బీట్‌లో ఆయన వాయిస్ కలిసిపోతూ ఫెస్టివ్ మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. విజువల్స్ కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంటూ, రామ్ తన గ్యాంగ్‌తో కలిసి సెలబ్రేషన్ మోడ్‌లో ఎంజాయ్ చేస్తూ కనిపించటం ఫ్యాండమ్, స్టార్ మానియాకి అద్దం పడుతుంది.ఈ చిత్రంలో భగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా నటించగా, సూపర్‌స్టార్‌గా ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ వంటి ప్రముఖ నటులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ ప్రస్తుతం చివరి దశ షూటింగ్ జరుపుకుంటున్న "ఆంధ్ర కింగ్ తాలూకా" నవంబర్ 28న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కిష్కింధపురి' చాలా ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్

### ఆడియన్స్ కి ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**
–నా ఫస్ట్ సినిమా చావు కబురు చల్లగా. ఆ సినిమా తర్వాత గీత ఆర్ట్స్ లోనే మరో సినిమా చేయాలి. అయితే కొన్ని కారణాల వల్ల డిలే అయింది. ఒక సందర్భంలో నిర్మాత సాహు గారికి ఈ కథ చెప్పాను. ఆయనకి చాలా నచ్చింది. తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ గారు విన్నారు. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అందరికీ కథ నచ్చడంతో ప్రాజెక్ట్ ని మొదలుపెట్టాం.

**హారర్ సినిమానే చెప్పాలని ఎందుకు అనిపించింది?**
–నాకు హారర్ సినిమా చాలా ఇష్టం, ఆ జానెర్ కి ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. హారర్ ని ఇష్టపడే ఆడియన్స్ కి నచ్చేలా ఒక కథ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. కిష్కిందపురి హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా. ఇందులో ఎడ్జ్ అఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా వున్నాయి.

–ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనే ఈ సినిమా చేయడం జరిగింది. నాకు ప్రతి సినిమాలో ఒక కొత్త విషయాన్ని చెప్పాలని ఆలోచన ఉంటుంది. నాకు తొలి సినిమాలో కూడా చాలా వైవిధ్యమైనటువంటి అంశాన్ని చెప్పడం జరిగింది. ఈ సినిమా కూడా హారర్ లో ఒక కొత్త అనుభూతిని అందించబోతుంది. చాలా ఇంపార్టెంట్ విషయాన్ని ఈ సినిమాతో చెబుతున్నాం.

**ఈ కథ విన్న తర్వాత సాయి శ్రీనివాస్ గారు ఎలా రియాక్ట్ అయ్యారు?**
–ఈ కథ ఆయనకు చాలా నచ్చి. సాయి గారు యాక్షన్ హల్క్ హీరో. ఆయన ఈ కథ విని ఉన్నది ఉన్నట్లుగా తీయమని చెప్పారు. మేము ఏదైతే అనుకున్నామో అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది. కథ, విజువల్, టెక్నికల్ గా ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని సాయి గారు మొదటి నుంచి నన్ను చాలా సపోర్ట్ చేశారు.

**కిస్కిందపురి టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**
–కిష్కింధపురి అంటే మనకి రామాయణం గుర్తొస్తుంది. ఈ కథకి స్ఫూర్తి రామాయణం. అయితే ఆ స్ఫూర్తి చాలా మెటాఫర్ గా వుంటుంది. ఈ సినిమాని డీ కోడ్ చేసుకున్న వారికి రామాయణం నుంచి చాలా రిఫరెన్స్ దొరుకుతాయి.

**అనుపమ క్యారెక్టర్ గురించి?**
అనుపమ ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ చేశారు. ఇందులో హీరో హీరోయిన్ క్యారెక్టర్స్ నేను చూసిన రియల్ లైఫ్ ఇన్సిడెంట్ ఇన్స్పిరేషన్ గా తీసుకున్నాను. ఇద్దరు కూడా కొత్తగా కనిపిస్తారు.



–ఈ సినిమా అంతా కూడా ఒక తెలియని ప్లేస్ లో జరుగుతుంది. అందుకే చాలావరకు పెక్యులర్ గా ఉండే క్యారెక్టర్స్ ని తీసుకోవడం జరిగింది.

**ఈ సినిమా కోసం పెద్ద సెట్ వేసినట్లుగా ఉన్నారు?**
–ఒక రేడియో స్టేషన్ కి వెళ్లడం వల్ల జరిగిన కథ ఇది. రేడియో స్టేషన్ లో చాలా మ్యాసివ్ గా ఉండాలి. అలాగే ఈ కథ 1989లో మొదలవుతుంది. అలాంటి ఒక వింటేజ్ వైబ్ ని క్రియేట్ చేశాం. ఈ సినిమాలో కనిపించే లొకేషన్స్ కూడా చాలా డిఫరెంట్ గా ఉంటాయి. సినిమా త్రూ అవుట్ పరిగెడుతూనే ఉంటుంది. కథలో చాలా యాక్షన్ ఉంది.

**సాహు గారి సపోర్ట్ ఎలా ఉంది?**
ఈ కథ విన్న దగ్గర నుంచి ఇప్పటివరకు మేము ఏది కావాలంటే అది సమకూర్చారు. సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడ రాజీ పడకుండా ఇచ్చారు.

**సెన్సార్ రిపోర్టు ఏమిటి?**
–చాలా రోజుల తర్వాత ఒక మంచి హారర్ మిస్టరీ సినిమా చూసామని చెప్పారు. కొన్ని సీక్వెన్స్ చాలా భయంగా అనిపించాయి, మేం భయపడితే పిల్లలు కూడా భయపడతారు కదా అని 'ఏ' ఇచ్చారు. ఈ సినిమాలో ఒక్క స్మోకింగ్, డ్రింకింగ్ షాట్ ఉండదు. ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన క్లీన్ సినిమా ఇది.

**మ్యూజిక్ గురించి?**
–చేతన్ మ్యూజిక్ అదరగొట్టాడు. మూడు పాటలు అద్భుతంగా చేశాడు. ఆర్ఆర్ తో నెక్స్ట్ లెవెల్ తీసుకెళ్లాడు.

**సాయి అనుపమ కాంబినేషన్లో వచ్చిన రాక్షసుడు సూపర్ హిట్ కదా.. మరి ఈ సినిమా అంచనాలను అందుకుంటుందా?**
–మేమైతే కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఒక సెన్సిబుల్, మంచి సినిమా చేశామని నమ్మకం ఉంది. కచ్చితంగా వర్కౌట్ ఉందనే వర్క్ అవుట్ అవుతుందనే నమ్ముతున్నాం. అవుట్ పుట్ చూసుకున్నాక చాలా హ్యాపీగా ఉన్నాం. టెక్నికల్ సినిమా టాప్ నాచ్ ఉంటుంది. గ్రాఫిక్స్ చాలా అద్భుతంగా వచ్చాయి.

**కొత్తగా చేయబోయే సినిమాలు గురించి?**
–రెండు కథలు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఈ సినిమా రిలీజ్ తర్వాత వాటి గురించి తెలియజేస్తాం.

## డిజే టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ కొత్త చిత్రం చిలకా ప్రొడక్షన్స్ లో రాగ్ మయూర్ హీరోగా ప్రారంభం !!!

రచయిత-దర్శకుడు విమల్ కృష్ణ, సృజనాత్మక కథలకు పేరుగాంచాడు, 2022 కామెడీ DJ Tillu తో విజయవంతంగా అరంగేట్రం చేశాడు. ఈ చిత్రం భారీ సంచలనంగా మారింది మరియు ఆ పాత్ర తెలుగు రాష్ట్రాల్లో ఇంటి పేరుగా మారింది. ప్రతిభావంతులైన దర్శకుడు చిన్న విరామం తర్వాత తిరిగి వచ్చాడు, అన్ని సినీ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. అతను మరో వింత పాత్రను క్రేజీ విధంగా సృష్టించడానికి మరియు పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నాడు.



చిత్రనిర్మాత ఇప్పుడు చిలకా ప్రొడక్షన్స్ నిర్మించనున్న తన తదుపరి ప్రాజెక్ట్‌తో తిరిగి వచ్చాడు. ఇటీవల మేకర్స్ విమల్ కృష్ణ మరియు సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల నటించిన సరదా వీడియోతో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఈ వీడియో వైరల్ అయ్యింది మరియు ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై అంచనాలను పెంచింది. ఈరోజు అధికారిక పూజా వేడుకను పూర్తి చేయడం ద్వారా మేకర్స్ ఆశ్చర్యపోయారు.
ఈ చిత్రంలో ప్రతిభావంతులైన రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్, ప్రిన్స్ సెసిల్, అనన్నయ, చరిత్ర్ మరియు ఇతరులు నటించారు. విమల్ కృష్ణ ప్రతిభావంతులైన సాంకేతిక బృందాన్ని ఎంపిక చేశారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు మరియు శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. జె.కె. మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు మరియు ఎడిటింగ్‌ను అభినవ్ కునపరెడ్డి నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి మొత్తం బృందం హాజరయ్యారు. మేఘ చిలక మరియు స్నేహ జగ్తియాని క్లాప్ కొట్టారు. సునీల్ నామా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, విమల్ కృష్ణ స్క్రిప్ట్ అందజేశారు. పూజా కార్యక్రమంలో చాలా ప్రత్యేక క్షణాలు జరిగాయి. ఈ చిత్రం షూటింగ్ ఈరోజు నటీనటులతో ప్రారంభమైంది – చేరారు.

ప్రేక్షకులను ఉత్కంఠభరితంగా మార్చే ఒక వింత పాత్ర మరియు భావనను వివరించడానికి విమల్ కృష్ణ సిద్ధంగా ఉన్నాడు. పేరు పెట్టని ఈ ప్రాజెక్ట్ చిలక ప్రొడక్షన్స్ కోసం 4వ నిర్మాణం, ఇది గతంలో ఆ ఒక్కటి అడక్కు చిత్రాన్ని నిర్మించింది. అభిరుచి గల నిర్మాతలు రాజీవ్ చిలక, రాజేష్ జగ్తియాని, హిరాచంద్ దండ్, నవీన్ చంద్ర ఈ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756